# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | గురువారం 20 ఫిబ్రవరి, 2025 | సంపుటి : 04 / సంచిక : 19/ పేజీలు : 8 / వెల : రూ.5/-




శ్రీ మహావిష్ణువు హెచ్చరిక..

## కేజీ టు పీజీ విద్యలో....

# సమూల మార్పులు..!!

### రేమండ్స్‌తో కీలక ఒప్పందం

- మన విద్యా రంగాన్ని దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం
- ఇప్పటి వరకు అమలు చేస్తోన్న మూస పద్ధతులకు స్వస్తి...
- సృజనాత్మకత పెంపొందించేలా కేజీ టు పీజీ విద్య కరిక్యులమ్‌లో సమూల మార్పులు
- డిగ్రీ విద్యా పూర్తి చేసుకుని కాలేజీ నుంచి బయటకు వచ్చే విద్యార్థికి వెనువెంటనే
- ఉద్యోగం లభించేలా నైపుణ్యాలను అభివృద్ధి చేస్తున్నాం..
- జాతీయ విద్యావిధానంతో సమాంతరంగా సాంకేతికత అనుసంధానం ప్రధాన ఉద్దేశ్యం
- విద్య శాఖ మంత్రి నారా లోకేశ్

2లో

ఉపాధ్యాయ శిక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం, పాఠ్యాంశాల్లో సాంకేతికతను సమగ్రపరచడం, విద్యార్థుల ఇంగ్లీష్ కమ్యూనికేషన్ నైపుణ్యాలను బలోపేతం చేయడం ద్వారా విద్య నాణ్యతను పెంచడానికి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సులోచనాదేవి సింఘానియా స్కూల్ ట్రస్ట్‌తో రాష్ట్ర ప్రభుత్వం కీలక ఒప్పందం (ఎంఓయు) కుదుర్చుకుంది. మంత్రి నారా లోకేష్, డైరెక్టర్ (రేమండ్ గ్రూప్) ట్రస్ట్ ఛైర్మన్ గౌతమ్ హరి సింఘానియా ఈ అవగాహన ఒప్పందంపై సంతకం చేశారు..



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగంలో సమూల మార్పులు చేసేందుకు కూటమి సర్కార్ చకచకాల ఏర్పాట్లు చేస్తుంది. మన విద్యా రంగాన్ని దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ ఓ ప్రకటనలో స్పష్టం చేశారు. ఇప్పటి వరకు అమలు చేస్తోన్న మూస పద్ధతులకు స్వస్తి చెప్పి సృజనాత్మకత పెంపొందించేలా కేజీ టు పీజీ విద్య కరిక్యులమ్‌లో సమూల మార్పులు తెస్తున్నామని అన్నారు. డిగ్రీ విద్యా పూర్తి చేసుకుని కాలేజీ నుంచి బయటకు వచ్చే విద్యార్థికి వెనువెంటనే ఉద్యోగం లభించేలా నైపుణ్యాలను అభివృద్ధి చేస్తున్నామని ఆయన వెల్లడించారు. జాతీయ విద్యావిధానం లక్ష్యసాధనలో భాగంగా రాష్ట్రంలో విద్యానైపుణ్యాలు అభివృద్ధి

## మోదీ ఏదో చెప్పబోయారు..

# నేను టారిఫ్‌లు తప్పవన్నా: ట్రంప్

### మనం ఇక్కడ ఏం చేయబోతున్నాం..

### పరస్పరం పన్నులు విధించుకోబోతున్నాం

- నేను ఇటీవల ప్రధానికి (మోదీకి) చెప్పాను
- మీరు ఎంత ఛార్జి చేస్తే.. నేనూ అంతే విధిస్తా..
- అమెరికా నుంచి దిగుమతి చేసుకొనే వాటిపై అత్యధిక
- సుంకాలు విధించే దేశాల్లో భారత్ కూడా ఉంది
- ఆటోమొబైల్ రంగంలో ఇది స్పష్టంగా కనిపిస్తుంది
- ఆటో దిగుమతులపై 100శాతం పన్ను విధిస్తుంది

2






## శ్రీశైలంలో మహాశివరాత్రి

## బ్రహ్మోత్సవాలు

# ప్రారంభం

- ఉదయం 9 గంటలకు శ్రీకారం చుట్టిన ఆలయ ఈవో ఎం.శ్రీనివాసరావు
- భారీగా భక్తులు తరలిరానున్న నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లు చేశారు
- భక్తులకు అదనపు క్యూలైన్ల నిర్మాణం, తాత్కాలిక వసతి, పార్కింగ్ ఏర్పాటు
- ఆలయ పరిధిలో స్వాగత తోరణాలను ఏర్పాటు చేయడంతో కొత్త కళను సంతరించుకుంది

**శ్రీశైలం ఆలయం:** ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉదయం 9 గంటలకు ఆలయ ఈవో ఎం.శ్రీనివాసరావు, అర్చకులు, వేద పండితులు యాగశాల ప్రవేశం చేసి ఈ ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. భారీగా భక్తులు తరలిరానున్న నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లు చేశారు. భక్తులకు అదనపు క్యూలైన్ల నిర్మాణం, తాత్కాలిక వసతి, పార్కింగ్ ఏర్పాటు చేశారు. ఆలయ పరిధిలో స్వాగత తోరణాలను ఏర్పాటు చేయడంతో కొత్త కళను సంతరించుకుంది. బుధవారం రాత్రి 7 గంటలకు బ్రహ్మోత్సవాలకు సకల దేవతలను ఆహ్వానిస్తూ ఆలయ ప్రధాన ధ్వజస్తంభంపై ధ్వజపటాన్ని ఆవిష్కరించనున్నారు.




## మిర్చి రైతులను..

# ఆదుకోండి..!!

### శివరాజ్ సింగ్ చౌహాన్‌కు చంద్రబాబు లేఖ

- ఏపీలో మిర్చి రైతులను ఆదుకునేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలి
- మార్కెట్ జోక్యం ద్వారా తగ్గిన ధరను భర్తీ చేసేలా చూడాలి
- సాగు వ్యయానికి, విక్రయధరకు మధ్య వ్యత్యాసాన్ని గుర్తించాలి
- 50 శాతం నిష్పత్తిలో కాకుండా వందశాతం నష్టాన్ని కేంద్రం భరించాలి
- ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రైతులను ఆదుకోవాలి : ఏపీ సీఎం



**అమరావతి:** ఏపీలో మిర్చి రైతులను ఆదుకునేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు కోరారు. ఈ మేరకు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు ఆయన లేఖ రాశారు. మార్కెట్ జోక్యం ద్వారా తగ్గిన ధరను భర్తీ చేసేలా చూడాలని కోరారు. సాగు వ్యయానికి, విక్రయధరకు మధ్య వ్యత్యాసాన్ని గుర్తించాలని కోరారు. 50 శాతం నిష్పత్తిలో కాకుండా వందశాతం నష్టాన్ని కేంద్రం భరించాలని పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రైతులను ఆదుకోవాలని చంద్రబాబు కోరారు. గడిచిన 10 ఏళ్లుగా మిర్చి ఉత్పత్తి, ధరలపై వివరాలను సీఎం సమర్పించారు.

## మెరిట్ ఆధారంగానే వైస్ ఛాన్సలర్ల..

# నియామకం..!!

### ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నత విద్య సరికొత్త అధ్యాయాన్ని సూచిస్తోంది

- వైస్ ఛాన్సలర్లను పూర్తి మెరిట్ ఆధారంగా నియమించాం
- భావి పౌరులను తీర్చిదిద్దడంలో ఉన్నత విద్య కీలక పాత్ర పోషిస్తోంది
- గత పాలనలో రాజకీయ ప్రభావం, లాబీయింగ్‌తో వీసీల నియామక ప్రక్రియ బలహీనపడింది
- తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెరిట్ ఆధారిత వ్యవస్థ..
- సేవ చేయడానికి అర్హులైన వ్యక్తులను నియమించేలా చేస్తుంది
- సామాజిక న్యాయాన్ని ప్రోత్సహిస్తూనే ఈ విధానం ఇప్పటికే ఫలితాలను అందిస్తోంది
- మొదటిసారిగా ఎస్టీ మహిళ ప్రొఫెసర్ ప్రసన్నశ్రీ వైస్ ఛాన్సలర్‌గా నియమితులయ్యారన్నారు
- కొత్తగా నియమితులైన వైస్ ఛాన్సలర్లందరినీ సీఎం అభినందదలు
- విద్య, విజ్ఞానాన్ని అభివృద్ధి చేయడంలో వారి పదవీకాలం విజయవంతం కావాలి
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నత విద్య సరికొత్త అధ్యాయాన్ని సూచిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. వైస్ ఛాన్సలర్లను పూర్తి మెరిట్ ఆధారంగా నియమించామని తెలిపారు. భావి పౌరులను తీర్చిదిద్దడంలో ఉన్నత విద్య కీలక పాత్ర పోషిస్తోందన్నారు. గత





పాలనలో రాజకీయ ప్రభావం, లాబీయింగ్‌తో వీసీల నియామక ప్రక్రియ బలహీనపడిందని విమర్శించారు. తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెరిట్ ఆధారిత వ్యవస్థ.. సేవ చేయడానికి అర్హులైన వ్యక్తులను నియమించేలా చేస్తుందన్నారు. సామాజిక న్యాయాన్ని ప్రోత్సహిస్తూనే ఈ విధానం ఇప్పటికే ఫలితాలను అందిస్తోందని సీఎం వెల్లడించారు. మొదటి సారిగా ఎస్టీ మహిళ ప్రొఫెసర్ ప్రసన్నశ్రీ వైస్ ఛాన్సలర్‌గా నియమితులయ్యారన్నారు. ఇది విద్య, సామాజిక న్యాయానికి గర్వకారణమైన మైలురాయిగా సీఎం పేర్కొన్నారు. కొత్తగా నియమితులైన వైస్ ఛాన్సలర్లందరినీ సీఎం అభినందించారు. విద్య, విజ్ఞానాన్ని అభివృద్ధి చేయడంలో వారి పదవీకాలం విజయవంతం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు.

# కేజీ టు పీజీ విద్యలో సమూల మార్పులు..!!

(మొదటిపేజీ తరువాయి)

చేసేందుకు సులోచనాదేవి సింఘానియా స్కూల్ ట్రస్ట్‌తో ఏపీ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఉండవల్లిలోని మంత్రి నారా లోకేష్ నివాసంలో ఏపీ ప్రభుత్వంతో సింఘానియా గ్రూప్ (రేమండ్స్) అవగాహన ఒప్పందం కుదిరింది. తిరుపతి జిల్లాలోని 14 పాఠశాలల్లో ఉపాధ్యాయుల పనితీరు, నాణ్యత, ఉపాధ్యాయ శిక్షణ, స్పోకెన్ ఇంగ్లీషు శిక్షణ వంటి అంశాల్లో విద్యా నైపుణ్యాన్ని తీసుకురావడం ద్వారా పాఠశాలల నిర్వహణలో మార్పులు తేవాలని నిర్ణయించారు. జాతీయ విద్యావిధానంతో సమాంతరంగా సాంకేతికత అనుసంధానం దీని ప్రధాన ఉద్దేశ్యం. ఐదేళ్ల వ్యవధిలో ఈ కార్యక్రమం అమలు చేయనున్నారు. తద్వారా లక్ష మంది విద్యార్థులకు మెరుగైన విద్య అందనుంది. తిరుపతి తర్వాత అమరావతి, విశాఖపట్నం, కాకినాడకు కూడా ట్రస్ట్ సేవలను విస్తరించనున్నారు. విద్యార్థులను ఉన్నత సాంకేతిక పరిజ్ఞానంతో నైపుణ్యవంతంగా తయారు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు సింఘానియా గ్రూప్ చైర్మన్ తెలిపారు. అలాగే పాఠశాలల్లోని ఉపాధ్యాయుల సామర్థ్యాలను బలోపేతం చేసేందుకు విజయవాడ, వైజాగ్, అమరావతిలో శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన చెప్పారు. పాఠ్యాంశాల్లో సాంకేతికతను మెరుగుపరచడం, ఆంగ్లంలో విద్యార్థుల కమ్యూనికేషన్ నైపుణ్యాలను బలోపేతం చేయడం ద్వారా విద్య నాణ్యతను పెంచడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా పేర్కొన్నారు.

## ఏపీలో ప్రస్తుతం...
# మిర్చి ధర ఎంతుంది ?

### జగన్ ఏమంటున్నారు..? బాబు యాక్షన్ ఎలా ఉంది..?

**ఏపీలో మిర్చి ధర పతనం పొలిటికల్‌గా ఘాటెక్కిస్తోంది. అధికార, విపక్షాల విమర్శలు, ప్రతివిమర్శలతో మరింత మంట పుట్టిస్తోంది. ఇక.. వైసీపీ అధినేత జగన్.. గుంటూరు మిర్చి యార్డ్ సందర్శనతో పీక్ స్టేజ్‌కు చేరింది. అయితే సీఎం చంద్రబాబు ఇప్పటికే తన మార్క్ యాక్షన్ ప్లాన్‌తో ముందుకు సాగుతున్నారు.**

గత సీజన్ వరకు మిర్చి ధర 21వేలకు పైగా పలికింది. అయితే.. సడెన్‌గా 13 వేలకు పడిపోవడం రైతులకు షాకిచ్చింది. అంతేకాదు క్వాలిటీ లేదంటూ కొన్ని చోట్ల తాలి కోత



కాయ కూడా 10 వేలు నుంచి 12 వేలకే అడుగుతున్నారు. దాంతో మహమ్మారి తెగుళ్ల నుంచి పంటను కాపాడుకున్న మిర్చి రైతులు లబోదిబోమంటన్నారు. ధర పతనంతో ఆందోళనలకు దిగారు. ఈ క్రమంలోనే.. వైసీపీ అధినేత జగన్.. గుంటూరు మిర్చి యార్డ్‌ను సందర్శించడం కాకరేపింది. మిర్చి రైతులను పరామర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా.. మిర్చి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు జగన్. 13వేల ధరతో మిరప రైతులకు పెట్టుబడి కూడా దక్కని పరిస్థితి నెలకొందన్నారు. వెంటనే పంటలకు మద్దతు ధరలు కల్పించాలని.. లేనిపక్షంలో రైతుల తరపున పోరాటాలకు దిగుతామని జగన్ హెచ్చరించారు. ఇక.. రైతుల ఆందోళనలతో మిర్చి ధరలపై సీఎం చంద్రబాబు సమీక్ష చేశారు. మిర్చి రైతులను ఆదుకోవాలంటూ కేంద్రానికి లేఖ రాశారు. ధరల స్థిరీకరణ నిధి కింద రేటు పెంచాలని విజ్ఞప్తి చేశారు. వర్షాల కారణంగా ఏపీలో మిర్చి పంటలు దెబ్బతిన్నాయని.. మిర్చి రైతుల సమస్యను ప్రత్యేక కేసుగా గుర్తించాలని కేంద్రాన్ని కోరారు. అలాగే.. రేపటి ఢిల్లీ పర్యటనలో మిర్చి రైతుల ఇబ్బందులను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. మరోవైపు.. మిర్చి రైతుల విషయంలో జగన్ కామెంట్స్‌పై ఏపీ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు రియాక్ట్ అయ్యారు. జగన్ తీరు కరెక్ట్ కాదని.. మిర్చికి మద్దతు ధర పెడితే అంతకుమించి రేటు పలకదని గుర్తుంచుకోవాలన్నారు. మిర్చి రైతుకు ఎక్కువ మేలు చేయాలనేదే తమ ప్రయత్నమని.. కేంద్రంతో నిరంతరం సంప్రదింపులు చేస్తున్నామని అచ్చెన్నాయుడు తెలిపారు.

## గుంటూరు మిర్చి యార్డుకు వైఎస్ జగన్..

**మిర్చి రైతులతో భేటీ..**

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ గుంటూరు మిర్చి యార్డుకు చేరుకున్నారు.. జగన్ వెంట వైసీపీ ముఖ్యనేతలు ఉన్నారు. జగన్ రాకతో మిర్చి యార్డుకు వైసీపీ నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున చేరుకున్నారు. మిర్చి యార్డుకు చేరుకున్న జగన్ మిర్చిని పరిశీలించి.. రైతులతో మాట్లాడనున్నారు.. మిర్చి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నాక మీడియాతో మాట్లాడనున్నారు వైఎస్ జగన్.. తాడేపల్లి నివాసం నుంచి గుంటూరు బయల్దేరిన జగన్ అభివాదం చేస్తూ ముందుకెళ్లారు. అయితే, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నందున ఎలాంటి పర్యటనలకు అనుమతి లేదంటూ మిర్చి యార్డ్ అధికారులు పేర్కొంటున్నారు. మిర్చి యార్డులో రాజకీయ సమావేశాలు నిషేధమంటూ మైక్‌లో వార్నింగ్ అనౌన్స్‌మెంట్స్ కూడా ఇస్తున్నారు.. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు.. అయితే, సభ, సమావేశం లేదు.. కేవలం మిర్చి రైతులతో జగన్ మాట్లాడతారంటోంది వైసీపీ.. ఒకవైపు అనుమతి తీసుకోకపోవడం.. మరోవైపు ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో జగన్ పర్యటనకు దూరంగా ఉన్నారు పోలీసులు..

# తెలంగాణ భవన్‌కు గులాబీ బాస్..

### బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వాహణపై చర్చ

**బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన పార్టీ కీలక సమావేశం జరుగుతోంది. 2001 ఏప్రిల్ 27న ఆవిర్భవించిన బీఆర్ఎస్ పార్టీ 25వ వసంతంలోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో ఈ భేటీపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.. ఈ స్టోరీ చూసేయండి.**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన పార్టీ కీలక సమావేశం జరుగుతోంది. 2001 ఏప్రిల్ 27న ఆవిర్భవించిన బీఆర్ఎస్ పార్టీ 25వ వసంతంలోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో ఈ భేటీపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. తెలంగాణభవన్‌లో రాష్ట్ర కార్యవర్గ విస్తృతస్థాయి సమావేశం



నిర్వహించారు. రాష్ట్ర కార్యవర్గం, జిల్లా అధ్యక్షులు, ప్రస్తుత, మాజీ ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు సమావేశానికి హాజరయ్యారు. ఈ నెలాఖరులో బహిరంగ సభ నిర్వహించాలని పార్టీ నాయకత్వం మొదట నిర్ణయించింది. అయితే బహిరంగ సభను ఈ నెలలో నిర్వహించడం కన్నా.. పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజు నిర్వహిస్తే బాగుంటందాన్న అంశంపై చర్చిస్తున్నారు. అధ్యక్ష ఎన్నిక నాటికి పార్టీ సభ్యత్వ నమోదు, గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి దాకా పార్టీ ప్రధాన కమిటీలు, అనుబంధ కమిటీల ఎన్నికల ని ర్వహణ, సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో అధ్యక్ష ఎన్నిక నిర్వహణ తదితర అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. పార్టీ చేపట్టాల్సిన కార్యాచరణ, అనుసరించే వ్యూహంపై పార్టీ శ్రేణులకు అధినేత కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు.

## 'బాహుబలి' ఫిరంగి ధ్వంసం చేసిన
# అతి చిన్న డ్రోన్..!

**రూ.33 కోట్లు బూడిదపాలు..!**

**రష్యాకు అత్యంత శక్తివంతమైన M-78 కోక్సాన్ ఫిరంగిని ఉత్తర కొరియా ఇచ్చింది. దీనిని శక్తివంతమైన ఫిరంగిగా పరిగణిస్తారు. కానీ ఒక చిన్న డ్రోన్ ఈ ఫిరంగిని నాశనం చేసింది. ఇది కిమ్ జోంగ్ ఉన్‌కు పెద్ద దెబ్బగా భావిస్తున్నారు. ఈ ఫిరంగి 43 కి.మీ దూరం నుండి తన లక్ష్యాన్ని ఛేదిస్తుంది. రాకెట్‌ను ఉపయోగిస్తే ఈ దూరం 43 నుండి 60 కిలోమీటర్లకు పెరుగుతుంది.**

రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కిమ్ జోంగ్ ఉన్ రష్యాకు యుద్ధం కోసం ఇచ్చిన అత్యంత ఖరీదైన



ఫిరంగిని ఉక్రెయిన్‌కు చెందిన ఒక సాధారణ డ్రోన్ ధ్వంసం చేసింది. ఆసక్తికరంగా, ఉత్తర కొరియాకు చెందిన ఈ ఫిరంగి ప్రపంచంలోని అత్యంత బలమైన ఫిరంగులలో ఒకటిగా పరిగణిస్తారు. న్యూస్ వాయిస్ ఆఫ్ ఉక్రెయిన్ ప్రకారం, ఉత్తర కొరియాకు చెందిన M-1978 కోక్సాన్ ఫిరంగి ఉక్రేనియన్ సైన్యం ఉద్రిక్తతను పెంచుతోంది. దీనిని ఇప్పుడు ఉక్రేనియన్ డాన్ ఓబ్లాస్ట్‌లో నాశనం చేసింది. అక్టోబర్ 2024లో, రష్యా ఈ ఫిరంగిని తన నౌకాదళంలో చేర్చుకుంది. 1978లో, ఉత్తర కొరియా M-కోక్సన్ ఫిరంగిని తయారు చేసింది. ఈ ఫిరంగి 43 కి.మీ దూరం నుండి తన లక్ష్యాన్ని ఛేదిస్తుంది. రాకెట్‌ను ఉపయోగిస్తే ఈ దూరం 43 నుండి 60 కిలోమీటర్లకు పెరుగుతుంది. ఈ ఫిరంగిని ఉత్తర కొరియాలో అత్యంత ముఖ్యమైన ఫిరంగిగా పరిగణిస్తారు. ఈ ఉత్తర కొరియా ఫిరంగిని ఆపరేట్ చేయడానికి, 8 మంది అవసరం. ఈ ఫిరంగి ప్రతి 5 నిమిషాలకు రెండు గుండ్లు పేల్చగలదు. ఆర్టిలరీ గన్ అసలు వెర్షన్ చైనీస్ టైప్ 59 ట్యాంక్ ఛాసిస్‌ను ఉపయోగించింది. అయితే, ఈ ఫిరంగి ఖరీదు రూ. 33 కోట్లు. అయితే, ఉత్తర కొరియా దీనిని బహుమతిగా ఇచ్చిందా లేదా రష్యాకు విక్రయించిందా అనేది వెల్లడించలేకపోయింది. రష్యా తన ఫిరంగి వ్యవస్థను బలోపేతం చేసుకోవడానికి ఈ ఫిరంగిని ఉపయోగించడం ప్రారంభించింది. ఇదిలావుంటే, ఉక్రెయిన్ రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకారం, దాదాపు 3 సంవత్సరాలుగా జరుగుతున్న ఈ యుద్ధంలో 21,000 కంటే ఎక్కువ రష్యన్ %ూఖీఎ%లు ధ్వంసమయ్యాయి. అదేవిధంగా, ఉక్రెయిన్ రష్యాకు చెందిన 10,120 ఫిరంగులను. 23,343 ఫిరంగి వ్యవస్థలను ధ్వంసం చేసింది. ఈ యుద్ధంలో 8 లక్షల 60 వేలకు పైగా రష్యన్ సైనికులు మరణించారు. 331 హెలికాప్టర్లు, 370 విమానాలు కూడా ధ్వంసమయ్యాయి. ఒక రష్యన్ జలాంతర్గామి కూడా యుద్ధంలో పూర్తిగా ధ్వంసమైంది. మరోవైపు, అమెరికా, జర్మనీతో సహా చాలా యూరోపియన్ దేశాల నుండి ఉక్రెయిన్ ఆయుధాలను పొందుతోంది. ఇంతలో, ఉత్తర కొరియా, చైనా రష్యాకు సహాయం చేస్తున్నాయి.

# శ్రీ మహావిష్ణువు హెచ్చరిక..

**ఈ తప్పులు చేయకండి..! చేశారో ధనం మీ జీవితంలో నిలవదు..!**

**గరుడ పురాణం హిందూ ధర్మంలోని 18 పురాణాలలో ఒకటి. ఇది మనిషి జీవన విధానం, ధర్మం, మరణానంతర జీవితం గురించి వివరిస్తుంది. శ్రీ మహావిష్ణువు ఇందులో కొన్ని అలవాట్ల గురించి హెచ్చరించారు. ఈ అలవాట్లు ఉన్నవారు ఎంతటి ధనవంతులైనా కాలక్రమంలో పేదరికంలోకి వెళతారని చెబుతున్నారు.**



శ్రీ మహావిష్ణువు కొన్ని అలవాట్ల గురించి చెప్పారు. ఈ అలవాట్లు కలిగిన వారు ఎంతటి ధనవంతులైనా పేదరికంలోకి వెళ్ళిపోతారని హెచ్చరించారు. అనవసర ఖర్చు, ఆలస్యంగా నిద్రించడం, అహంకారం, ఇతరులను కించపరచడం, దేవతలను గౌరవించకపోవడం వంటి అలవాట్లు కలిగిన వారు సంపద కోల్పోతారని గరుడ పురాణం సూచిస్తుంది.

**లేట్ నైట్ నిద్ర పోవడం...** చాలా మంది రాత్రి ఆలస్యంగా పడుకొని ఉదయం ఆలస్యంగా నిద్ర లేస్తారు. ఇది మంచి అలవాటు కాదు. ఉదయం సూర్యోదయానికి ముందే నిద్ర లేవడం ఆరోగ్యానికి మంచిది. ఆలస్యంగా నిద్ర లేచేవారు సోమరిపోతులుగా ఉంటారు. వారు జీవితంలో ఎప్పుడూ అభివృద్ధి చెందరు. ఉదయం బ్రహ్మ ముహూర్తంలో నిద్ర లేవడం వలన మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. కొత్త ఆలోచనలు వస్తాయి. అదే విధంగా ఆలస్యంగా నిద్ర లేవడం వలన చాలా అవకాశాలను కోల్పోతారు.

**శుభ్రత పాటించకపోవడం...** కొంతమంది రాత్రి పడుకునే ముందు తిన్న ప్లేట్లు, వంట పాత్రలు శుభ్రం చేయకుండానే పడుకుంటారు. ఇది లక్ష్మీదేవికి ఆగ్రహం కలిగిస్తుంది. శుభ్రంగా ఉండేవారి ఇళ్లల్లోనే లక్ష్మీదేవి ఉంటుంది. మురికిగా ఉండేవారి ఇళ్లకు లక్ష్మీదేవి రాదు. అందుకే రాత్రి పడుకునే ముందు పాత్రలను శుభ్రం చేసుకోవాలి. అలాగే చిరిగిన బట్టలు వేసుకోకూడదు. శుభ్రమైన బట్టలు వేసుకోవాలి. ఇల్లును, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం వలన లక్ష్మీదేవి అనుగ్రహం ఉంటుంది.

**ఇతరుల ధనాన్ని ఆశించడం...** కొంతమంది ఇతరుల ధనాన్ని, ఆస్తిని ఎలాగైనా కాజేయాలని చూస్తుంటారు. ఇది చాలా చెడ్డ పని. లక్ష్మీదేవి ఇలాంటి వారిని అసహ్యించుకుంటుంది. కష్టపడి సంపాదించిన ధనమే మనకు ఉపయోగపడుతుంది. ఇతరుల ధనాన్ని ఆశించడం వల్ల పేదరికం వస్తుంది. ఇతరుల కష్టాన్ని దోచుకోవడం మహా పాపం. దీని వలన భవిష్యత్తులో చాలా కష్టాలు ఎదుర్కోవలసి వస్తుంది.

**ఇతరులకు హాని కలిగించడం...** కొంతమంది ఇతరులకు మాటలతో, చేతలతో హాని కలిగిస్తుంటారు. ఇలాంటి వారిని లక్ష్మీదేవి ద్వేషిస్తుంది. ఎప్పుడూ డబ్బు కోసం ఆరాటపడుతుంటారు. కోపం, ఆవేశం వంటి చెడు లక్షణాలు కలిగి ఉంటారు. ఇలాంటి ప్రవర్తన పేదరికానికి దారి తీస్తుంది. ఇతరులకు సహాయం చేయడం వలన పుణ్యం లభిస్తుంది. అదే విధంగా ఇతరులకు హాని చేయడం వలన పాపం వస్తుంది.

**ధర్మం పాటించకపోవడం...** ధర్మం అంటే మంచి పనులు చేయడం. పెద్దలను గౌరవించడం, పేదవారికి సహాయం చేయడం, సత్యం మాట్లాడటం వంటివి ధర్మం కిందకు వస్తాయి. ధర్మాన్ని పాటించని వారు పేదరికంలోకి వెళ్ళిపోతారు. ధర్మం పాటించడం వలన సమాజంలో గౌరవం లభిస్తుంది. పుణ్యం కలుగుతుంది. శ్రీ మహావిష్ణువు చెప్పిన ఈ అలవాట్లను కలిగి ఉన్నవారు వెంటనే వాటిని వదిలివేయాలి. అప్పుడే లక్ష్మీదేవి అనుగ్రహం కలుగుతుంది. ధనవంతులుగా ఉంటారు. అంతేకాకుండా మంచి పనులు చేయడం వలన మనశ్శాంతి కూడా లభిస్తుంది.

## మోదీ ఏదో చెప్పబోయారు..
# నేను టారిఫ్‌లు తప్పవన్నా: ట్రంప్

**మనం ఇక్కడ ఏం చేయబోతున్నాం..**

**పరస్పరం పన్నులు విధించుకోబోతున్నాం**

**నేను ఇటీవల ప్రధానికి (మోదీకి) చెప్పాను**

**మీరు ఎంత ఛార్జి చేస్తే.. నేనూ అంతే విధిస్తా..**

**అమెరికా నుంచి దిగుమతి చేసుకొనే వాటిపై అత్యధిక**


**సుంకాలు విధించే దేశాల్లో భారత్ కూడా ఉంది**

**ఆటోమొబైల్ రంగంలో ఇది స్పష్టంగా కనిపిస్తుంది**

**ఆటో దిగుమతులపై 100శాతం పన్ను విధిస్తుంది**

**భారత్ ఎంత పన్ను విధిస్తే.. అంతే తామూ విధిస్తామని ప్రధాని మోదీకి నేరుగా చెప్పినట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు.**

టారిఫ్‌ల విషయంలో ఎవరికీ మినహాయింపు లేదని తాను మోదీతో వెల్లడించినట్లు ట్రంప్ పేర్కొన్నారు. వీరిద్దరి మధ్య ఇటీవల జరిగిన మీటింగ్‌లో టారీఫ్‌ల గురించి ఆసక్తికర చర్చ నడిచింది. ఈ విషయాన్ని స్వయంగా ట్రంపే నేడు వెల్లడించారు. బిలియనీర్ మిత్రుడు ఎలాన్ మస్క్‌తో కలిసి ఆయన నేడు విలేకర్ల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ..“ మనం ఇక్కడ ఏం చేయబోతున్నాం.. పరస్పరం పన్నులు విధించుకోబోతున్నామని నేను ఇటీవల ప్రధానికి (మోదీకి) చెప్పాను. మీరు ఎంత ఛార్జి చేస్తే.. నేనూ అంతే విధిస్తా. ఇంతలో ఆయన (మోదీ) ఏదో చెప్పబోయారు. వద్దు.. వద్దు .. నేను దానిని ఇష్టపడను. మీరు ఎంత ఛార్జి చేస్తే.. నేను అంతే విధిస్తాను” అని స్పష్టంగా చెప్పాను. అమెరికా నుంచి దిగుమతి చేసుకొనే వాటిపై అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో భారత్ కూడా ఉంది. ముఖ్యంగా ఆటోమొబైల్ రంగంలో ఇది స్పష్టంగా కనిపిస్తుంది. అమెరికా నుంచి దిగుమతి అయ్యే కార్లపై దాదాపు 100శాతం సుంకాలను విధిస్తుంది. తాజాగా సమావేశంలో ట్రంప్ పక్కనే కూర్చొన్న మస్క్ కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించారు. “అవును. ఆటో దిగుమతులపై 100శాతం పన్ను విధిస్తుంది”



అని ట్రంప్ వ్యాఖ్యలను సమర్థించారు.దీనికి మరోసారి ట్రంప్ స్పందిస్తూ.. “అవి చాలా చిన్నవి.. వాటిని మించిన సుంకాలు విధిస్తుంది. ఇతరులు కూడా అంతే. నేను 25 శాతం పన్నులు విధిస్తే.. అబ్బో అంత భయంకరంగానా అని అంటారు.. అందుకే నేను ఆ మాట ఇక అనను. వారెంత విధిస్తే.. మనమూ అంతే ఛార్జి చేస్తాం. నాతో ఎవరూ వాదించలేరు. అప్పుడే వారు సుంకాలను నిలిపేస్తారు.” అని వివరించారు. పన్ను విషయంలో భారత్‌ను ట్రంప్ తప్పుపట్టడం ఇదే తొలిసారి కాదు. తన తొలి విడత పాలన సమయంలో కూడా ఇండియన్ టారిఫ్ కింగ్ అని వ్యాఖ్యానించేవారు. ఈ సందర్భంగా భారత్ ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య పెంచేందుకు అమెరికా డబ్బులు ఇవ్వడంపై కూడా ట్రంప్ స్పందించారు. న్యూఢిల్లీ వద్ద చాలా సొమ్ము ఉందన్నారు. ప్రపంచంలోనే అత్యధిక పన్నులు వసూలు చేస్తున్న దేశాల్లో అది ఒకటిగా అభివర్ణించారు. తనకు భారత ప్రజలు, ఆ దేశ ప్రధాని పట్ల చాలా గౌరవం ఉందన్నారు. కానీ, వారి ఓటర్ల సంఖ్యను పెంచేందుకు 21 మిలియన్ డాలర్లు ఇవ్వాలా? మరి మన దేశంలో ఓటర్ల పరిస్థితి ఎలా ఉందని ట్రంప్ ప్రశ్నించారు. ప్రధాని మోదీ ఇటీవల వాషింగ్టన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా భారత్-అమెరికా వాణిజ్యాన్ని 2030 నాటికి 500 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు. దీంతోపాటు ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకొనేందుకు సన్నాహాలు మొదలుపెట్టారు.

## కాలుష్య సమస్య నుండి జగ్గయ్యపేట

# ప్రాంతాన్ని రక్షించండి

**రాంకో సిమెంట్స్ సదస్సును నిలిచివేయండి**

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 19 సూర్య న్యూస్ :** భూగ్రహం మాత్రమే జీవ మానవ పరిణామానికి ఆవాస్ యోగ్యమైనది, జీవజాతుల మనుగడ, జీవవైవిద్య సంపదకు



ప్రకృతి నిలయంగా పర్యావరణ సమతుల్యానికి ఆధారంగా ఉంది. సహజ సిద్ధమైన జీవ.జీవ వేతర అంశాలు ఒకదానిపై ఒకటి ఆధారపడి ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొనడానికి దోహద పడుతుంది. ప్రకృతి దైవంగా భావించే సంస్కృతి, సాంప్రదాయాలు. జీవనశైలిలో రోజు రోజు మార్పు రావడం వలన. వాతావరణం బలహీనపడి, జీవులపై కాలుష్య ప్రభావం చూపుతుంది. ప్రకృతి పంచభూతాలు ఒత్తిడికి గురై, జీవవరణం బలహీన పడడానికి దోహదపడుతుంది. పారిశ్రామికరణ ద్వారా ఏర్పడే వ్యర్థ పదార్థాలైన విషవాయువులు, దుమ్ము, దూళి, రేడియోధార్మిక కిరణాలు వాతావరణంలో వెదజల్లడం వలన, ఓజోన్ రక్షిక పోర బలహీనమై, హరిత గ్రవా ప్రభావం చూపడం వలన ఆక్సిజన్ వంటి ప్రాణవాయువు తగ్గి పోవడమే కాక, సకల జంతువులలోమార్పులు ఏర్పడి,అంతర్జాతీయ ఉష్ణోగ్రతపెరిగిపోయి,అకాల వర్షాలు తగ్గిపోతూ భూకంపాలు తరచుగా రావడం వలన, జీవన మనుగడ ప్రమాదపు అంచులలోకి చేరింది. విషవాయువులు , వ్యర్థ రసాయనాలు ఏరుకుపోవడం ద్వారా హృదయ కోసం సమస్యలు, శ్వాస సంబంధ, సుఖ సంసారాలు కూడా తగ్గటం. రక్తంలో ఆక్సిజన్ తగ్గి పక్షవాత సమస్యలు.శర్మ సంబంధం సమస్యలతో పాటు క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలు తీవ్రంగా పెరుగుతున్నాయి. ప్రకృతి సిద్ధ ఆహార ఉత్పత్తులు పోషక పదార్థాలపై ప్రభావం చూపటమే కాక, మానవ ఆరోగ్యం పై దెబ్బతీస్తున్నాయి. పక్షుల మనుగడకు కారణభూతమవుతున్నాయి. ప్రాణదారమైన స్వచ్ఛమైన నీరు, గాలి, ప్రధానంగా కాలుష్యానికి గురి అవ్వటం ద్వారా వాతావరణ సమతుల్యత తప్పిపోయి, పూర్తి జీవ వర్ణాన్ని బలహీన పరుస్తున్నాయి. ఖనిజ సంపద కరిగిపోయి, భూమి సాతుల్యంపై ప్రభావం కలిగించును ఆధునిక జీవనంలో అడవులు, హరితవనాలు కనుమరుగై పోవడానికి కాలుష్యమే ప్రధాన కారణం, తిరిగి ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని రాంకో సిమెంట్ వారి ఉత్పత్తుల కోసం కొత్తగా కనుల ఏర్పాటుకు ఈనెల 28వ తేదీన ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతున్నట్లు ప్రకటించిన సదస్సును నిరుపివేసి జగ్గయ్యపేట ప్రాంతాన్ని కాలుష్యం నుండి రక్షించాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

## మానవత్వం చాటుతున్న...

# మానవతా సేవా సంస్థ

**రైల్వే కోడూరు ఫిబ్రవరి 19 సూర్య న్యూస్:** మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదర్శ స్కూల్ వెనుక పక్క వడ్డేపల్లి నందు బోన్ క్యాన్సర్ తో బాధపడుతున్నటువంటి



సోని అనే మహిళ ను మానవత సంస్థ గుర్తించి వారికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ కీర్తిపాటి ప్రసాద్ వర్మ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడం సమాజం పట్ల మనందరి బాధ్యతని మానవత సమస్త చైర్మన్ కీర్తిపాటి ప్రసాద్ వర్మ అన్నారు ప్రతి ఒక్కరు కూడా సానుకూలంగా స్పందించి ఇలాంటి వారికి సహాయం అందించాలని ఆకాంక్షిస్తున్నానన్నారు దయాగుణంతో ఆపదలో సహాయం అందించిన వారికి దేవుడు సహాయం చేస్తారని దాతలు ముందుకు వచ్చి సహాయం అందించి ఆదుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ కీర్తిపాటి ప్రసాద్ వర్మ, అధ్యక్షులు ముద్దలూరు చంద్రమోహన్ రాజు, కోశాధికారి పొన్నూరు నిరంజన్ బాబు డైరెక్టర్లు ఏ శ్రీనివాసులు, కే బాలకృష్ణం రాజు, ఎస్ మస్తాన్ సాహెబ్ మరియు సభ్యులు పి రామకృష్ణ, జి మనోహర్ ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

## సమగ్ర గ్రామాభివృద్ధికి పంచాయతీ

# ఛాంపియన్స్ కృషి చేయాలి

**ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ని ను మర్యాదపూర్వకంగా కలిసిన పంచాయతీ ఛాంపియన్స్**

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 19 సూర్య న్యూస్** విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన వికసిత్ పంచాయత్ భాగంగా ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట రూరల్ మండలం నుంచి పంచాయతీ ఛాంపియన్స్ గా శిక్షణ పొందిన 8 మంది



బుధవారం జగ్గయ్యపేట పట్టణంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డి.పి.ఆర్. లో గ్రామ పంచాయతీలను సమగ్రంగా ఏ విధంగా అభివృద్ధి చేయాలనే అంశం పై ఫిబ్రవరి 10 తేదీ నుండి 16వ తేదీ వరకు శిక్షణ పొందిన అనేక విషయాల గురించి పంచాయతీ ఛాంపియన్స్ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ కి వివరించారు.ఎన్ఐఆర్ డి పిఆర్ లో నిర్వహించే ప్రోగ్రామ్స్ గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ కేశినేని ఫౌండేషన్ ద్వారా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) వికసిత్ పంచాయతీ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండలం యువకుల్ని భాగస్వాములు చేయటంపై హర్షం వ్యక్తం చేశారు. సమగ్ర గ్రామాభివృద్ధికి పంచాయతీ ఛాంపియన్స్ క్రియాశీలకంగా పని చేయాలన్నారు.ప్రతి కుటుంబంలో ఒక ఎంటర్ ప్రెన్యూర్ వుండాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయ సాధన కోసం ఎన్టీఆర్ జిల్లాలోని సమగ్ర గ్రామాలభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) లక్ష్యాన్ని పంచాయతీ ఛాంపియన్స్ నెరవేర్చాలన్నారు. పంచాయతీ ఛాంపియన్స్ కి అన్ని విధాలుగా సహకరిస్తానని శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ అభివృద్ధి సంస్థ మరియు పంచాయతీరాజ్ శిక్షణ పొందిన పంచాయతీ ఛాంపియన్స్ కోటేశ్వరరావు (నందిగామ జగ్గయ్యపేట PRO),పేరం రమేష్, దోరేపల్లి బాల గోపి, బాణావత్ సతీష్ నాయక్, పిల్లి చిట్టిబాబు, కొరివి సైదులు,నాగులు, కాకనబోయిన క్రాంతి కుమార్, తీగల రాజేష్ పాల్గొన్నారు.

## ఐపీ పెట్టి రూ.2. కోట్లతో....


# పరారైన బ్రదర్స్..!

- అప్పిచ్చినోళ్ళకు కుచ్చుటోపీ.!
- ఐనవాళ్లకే లక్షల్లో టోకరా.!
- వ్యాపార అవసరాల పేరుతో రుణాలు
- కోట్లు జమచేసి పారి పోతున్న మోసగాళ్ళు
- లబోదిబోమంటున్న బాధితులు

**మణుగూరు ఫిబ్రవరి 19 సూర్య న్యూస్:** పట్టణంలో మోసాలు పెరిగిపోతున్నాయి. వ్యాపారాల పేరుతో అప్పులు తీసుకోవడం తర్వాత అప్పిచ్చిన వారికి కుచ్చు టోపి పెట్టి పరారవడం వంటి సంఘటనలు భద్రాద్రి జిల్లా, మణుగూరు పట్టణంలో సాధారణమయ్యాయి. దీంతో నమ్మి అప్పులు ఇచ్చినవారు నిండామునగాల్సి వస్తోంది. తాజాగా మణుగూరు పట్టణ కేంద్రంలో శ్రీ లక్ష్మి శ్రీనివాస కిరాణా జనరల్ స్టోర్స్ వ్యాపారం చేస్తున్న రాము, లక్ష్మణ్ రూ.2 కోట్లతో ఉడాయించడంతో అతడికి అప్పులు ఇచ్చినవారు లబోదిబోమంటున్నారు. ఫైనాన్స్, చిట్టీల దందాకు పెట్టింది పేరైన మణుగూరు పట్టణంలో కొందరి మూలంగా చాలా వ్యాపారాలు దివాలా తీశాయి. మోసం చేయాలనుకున్న వారు అందరినీ నమ్మించి ఆస్తులు కొనుగోలు చేస్తున్నట్టు చెప్పి రూ. కోట్లు వసూలు చేసిపారిపోతున్నారు. గతంలో పలువురు ఐపీ పేరుతో అప్పులిచ్చినవారికి టోపీ పెట్టి.. ఇప్పుడు దర్జాగా తిరుగుతున్నారు. సురక్ష బస్టాండ్ సమీపంలో పాన్ మసాలా డబ్బా, నిర్వహించిన వ్యాపారి స్థానికంగా పలువురు వ్యాపారులను నమ్మించి వారి వద్ద అప్పులు తీసుకుని నష్టపోయానని వర్తక సంఘాన్ని కలిశారు. అది మరువక ముందే పూలమార్కెట్ సమీపంలోని లక్ష్మి వైన్స్ ఏరియాలో మహిళ కోట్లల్లో చిట్టీల నడుపుతూ ప్లేట్ ఫిరాయించింది. ఇంకేముంది రాత్రికి రాత్రే బిచాణాఎత్తేశారు. ఈ సంఘటన మరవక ముందే పట్టణంలోని మార్కెట్లో కిరాణా జనరల్ స్టోర్స్ వ్యాపారం నిర్వహించిన అన్నదమ్ములు ఇద్దరూ పలువురి వద్ద దాదాపు రూ. 2 కోట్లమేర అప్పులు చేసి ఉడాయించారు. దీంతో అప్పులిచ్చిన వాళ్లు ఆందోళన చెందుతున్నారు.




**సొంతవారినే నమ్మించి..!:–** మణుగూరు పట్టణంలో దివాలా, బిచాణా ఎత్తేస్తున్న సంఘటనలు ఏడాదికేడాది పెరుగుతూనే ఉన్నాయి. నమ్మినోళ్లను ముంచేసి పరారవుతున్నారు. కొందరు నష్టపోయామంటూ ఐపీపెడుతున్నారు. మరికొందరు ఇవ్వాల్సిన వారు ఇవ్వడం లేదని, రికవరీ అయినపుడు అప్పు కడతామంటూ మెలిక పెడుతున్నారు. ఫైనాన్స్, చిట్స్ దందాల్లో మోసాలతో చాలామంది ఆర్థికంగా చితికిపోయారు. నాలుగు డబ్బులు సంపాదించొచ్చన్న ఆశతో ఫైనాన్సో పెట్టుబడిపెడితే అసలు కూడా రాకుండా నష్టపోయిన వారుఎందరో ఉన్నారు. మణుగూరు మండలం లోని అన్నారం గ్రామంలో సొంత వారికే కిరాణా వ్యాపారం చేసే గీద బ్రదర్స్ కుచ్చుటోపీ పెట్టారు. ఆర్థిక అవసరాలు తీర్చుకుందామని గీద నాగేంద్ర రూ.3 లక్షల చిట్టీలు రెండు కడితే మాకు తెలియకుండా చిట్టిలు పాడుకున్నారని తెలిపింది. అంతే కాకుండా వ్యాపారం అభివృద్ధి చేసుకునేందుకు ఇంకా డబ్బులు కావాలని అడిగితే పంట పొలం తాకట్టు పెట్టి రూ.13 లక్షలు ఇచ్చానని బోరున విలపిస్తున్నారు. అదే గ్రామానికి చెందిన జెట్టి సరోజిని ఆడపిల్ల పెళ్లి కోసమని రూ.4 లక్షలు దాసుకుంటే పెళ్లి టైమ్ కి అందిస్తానని తీసుకుని ఇప్పటివరకు తిరిగి ఇవ్వలేదని




ఆవేదన చెందుతున్నారు.

**అప్పు ఇచ్చినోళ్లకే నోటీసులు:–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం అన్నారం గ్రామానికి చెందిన గీద రాము, లక్ష్మణ్ అనే అన్న దమ్ములు సొంత గ్రామంలో అయిన వారి దగ్గర, పట్టణంలో పలువురి వద్ద రూ. 2 కోట్లకు పైగా అప్పులు చేశాడు. ఒక్కొక్కరి వద్ద నూటికి రూ. 2నుంచి రూ. 10 వరకూ మిత్తి చెల్లిస్తానని అప్పులు చేశాడు. ఈ సొమ్మంతా బినామీ పేరుతో బ్యాంక్ లో జమచేసినట్లు ప్రచారం జరుగుతోంది. చివరకు అతడు నడిపిస్తున్న షాపు మూసివేయడంతో అందరూ ఆందోళన చెందారు. అయితే మేము ఎక్కడికి వెళ్ల లేదని,10 సంవత్సరాలకు మీ అప్పు తిరిగి చెల్లిస్తానని అడ్వకేట్ ద్వారా అప్పులు ఇచ్చిన వాళ్లందరికీ నోటీసులు పంపించారు. ఈ నోటీసులతో భాదితులు, ఐపి పెట్టిన గీద బ్రదర్స్ షాపుల వద్ద ఆందోళనలు చేస్తూ రోడ్లపైకి వచ్చి లబోదిబోమంటున్నారు. మణుగూరు వర్తక సంఘం వారి దగ్గరకు వెళ్లి బాధితులు గోడును వెళ్లబోసుకున్నారు. వర్తక సంఘం వారు వారిని ఎక్కడ ఉన్నా పిలిపించి మీ డబ్బులు సెటిల్మెంట్ చేస్తామని తెలపడంతో ఆందోళనలు విరమించారు.

## చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా భారీ ర్యాలీ

**పామిడి ఫిబ్రవరి 19 సూర్య న్యూస్ :** చత్రపతి శివాజీ 395 వ జయంతి పామిడి పట్టణంలో ఉన్నటువంటి శ్రీ భౌసార క్షత్రియ ఆధ్వర్యంలో శత్రువులందరూ కలిసి చత్రపతి



శివాజీ విగ్రహాన్ని ఊరేగిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం బహుశా క్షత్రియులు మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే చత్రపతి శివాజీ గతంలోని హిందుత్వాన్ని అణిగిదొక్కాలని కొంతమంది దుష్టశక్తులు ఉన్న అలాంటి దుష్ట శక్తులను రూపుమాపి హిందుత్వం కోసం పనిచేసిన మహానుభావుడు చత్రపతి శివాజీ ఇప్పటి కూడా మనమందరం హిందువులు అంటే కేవలం ఛత్రపతి శివాజీ చేసిన పుణ్యమే అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డబ్బిదారి పిరక అధ్యక్షులు శ్రీనివాసులు, నాగభూషణ, యువజన అధ్యక్షులు జోజోడే కుమార్ ,కొండా శేఖర్, అడ్వకేట్ దత్తు,లైబ్రరీ రవీంద్రనాథ్, రమణ రావ్,అనిల్ కుమార్, నవీన్ కుమార్,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శివ మాల ధరించిన శివ స్వాములకు అన్నదానం చేసిన

# మాస్టర్ వీవర్ మాజీ సర్పంచ్ డి.సి ఈశ్వరయ్య సన్స్

**మాస్టర్ వీవర్ డి.సి మంజునాథ్, హెచ్.పీ గ్యాస్ ప్రొప్రైటర్ డి.సి లోకేష్**

**సోమందేపల్లి ఫిబ్రవరి 19 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి సన్నిధిలో శివ మాల ధరించిన శివ స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన సోమందేపల్లి కి చెందిన మాస్టర్ వీవర్ డి.సి మంజునాథ్, సోమందేపల్లి హెచ్.పి గ్యాస్ ప్రొప్రైటర్ డి.సి లోకేష్, ముందుగా భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాన్ని నిర్వహించి తదనంతరం శివ స్వాము లకు స్వయంగా డి.సి మంజునాథ్, డి.సి లోకేష్, వారి చేతులమీదుగా





స్వాములకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో శివమాల ధరించిన శివ స్వాములు, గురుస్వాములు పోలేపల్లి హనుమంతు, పామిశెట్టి సురేంద్ర, అన్నదాన కార్యక్రమం పర్యవేక్షకులు హనుమంత రెడ్డి,యూత్ నరసింహమూర్తి, మారుతి, కురువ రామాంజనేయులు, కిష్ట, వెంకీ,సూర్య వెలుగు పత్రిక విలేఖరి శ్రీనివాసులు,మంజునాథ సిల్క్ గుమస్తా గోపాల్ యాదవ్, డ్రైవర్ శివప్ప, తదితరులు పాల్గొన్నారు.

# పాపప్రక్షాళణ కోసమే ఆ శివాలయ నిర్మాణం

**వైయస్సార్ సిపి కుట్రలో భాగమే కొత్తూరు ఘటన.... ఎమ్మెల్యే నల్లమిల్లి**

**అనపర్తి ఫిబ్రవరి 19సూర్య న్యూస్:** నియోజకవర్గం అనపర్తి కొత్తూరు గ్రామంలో శివాలయం ప్రతిష్టాపన ఆపడం వెనుక అసలు ఏం జరిగింది అనే విషయాన్ని అనపర్తి నియోజకవర్గం కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి వివరణ ఇచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తూరులో జగనన్న కాలనీగా పేరుపెట్టబడిన స్థలాలలో ఒక పట్టాదారునికి సంబంధించిన స్థలంలో శివాలయంఎటువంటి అనుమతులు లేకుండా నిర్మాణం చేసారు.ఇటీవల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లబ్దిదారులకు మూడేసి సెంట్ల చొప్పున నివేశన స్థలాలు కేటాయించాలని నిర్ణయించడం అందులో భాగంగా ఎక్కడెక్కడ ఖాళీ స్థలాలు ఉన్నాయో అధికారులు సర్వే నిర్వహించడం జరిగిందని ఆ సర్వేలో ఈ లబ్దిదారుడు ఇళ్ళు కట్టుకోనట్లుగా నివేదిక రావడం అధికారులు అతనిని పిలిపించి మాట్లాడటం జరిగిందని అధికారులతో లబ్దిదారుడు అనుమతుల విషయంపై ఎదురించి మాట్లాడటం, ఏంచేసుకుంటారో చేసుకోండి అని అతను మాట్లాడటంతో అధికారులు కలెక్టర్ వారికి పిర్యాదు చేయడం జరిగిందని ఆయన అన్నారు.తన కుమారుడు వివాహం హడావిడిలో ఉన్న మాకు విషయం తెలిసి నిర్మాణం అయిన తర్వాత ప్రతిష్ఠ ఆపడం సరికాదని ఆలోచించి కలెక్టరు వారితో యస్పీ వారితో మాట్లాడటం జరిగిందని దానికి వారు అనుమతులకు అప్లయ్ చేసుకున్న తర్వాత అనుమతులు వచ్చాక ప్రతిష్ఠ జరుపుకోవచ్చని సూచించడం జరిగిందన్నారు. తహశీల్దారు, ఎంపీడీవో, ఎస్సై తదితర అధికారులు ఒక కమిటీగా ఏర్పడి ఎవరైతే నిర్మాణం చేసారో ఆ వ్యక్తిని పిలిపించి అనుమతులు వచ్చే వరకూ ప్రతిష్ఠ వాయిదా వేయమని కోరారు. ఆ ప్రతిపాదనను వారు నిర్ద్వందంగా తిరస్కరించి మీకు చేతనైంది మీరు చేసుకోండి, మాకు చేతనైంది మేం చేసుకుంటాం అని



చెప్పి బయటకు రావడంతో పీటముడి పడింది.ఈ సంఘటనకు వక్రభాష్యం చెపుతూ దీనికి అధికార పార్టీ ఎమ్మెల్యే కారణమని చెపుతూ మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి ప్రెస్ మీట్ ద్వారా చెప్పడం జరిగింది.అలాగే విషయం తెలియని వారు ఒక వ్యక్తి ఇరవై లక్షలు ఖర్చు పెట్టి శివాలయం నిర్మించాడు అని అనుకుంటున్నారు. కానీ ఆయన చేసిన పాపాలను పోగొట్టుకోడానికి పాపప్రక్షాళణ చర్యగానే ఈ నిర్మాణం చేసాడని ఆ కాలనీ నిమిత్తం జరిగిన మూడు నుండి నాలుగు కోట్ల రూపాయిల అవినీతికి ఈ వ్యక్తి సూత్రధారుడని ఇదే వ్యక్తి గ్రామంలోని ఒక మతిస్థిమితం లేని వ్యక్తి భార్యని లోపరుచుకుని వారికి చెందిన 12 కోట్ల రూపాయిల ఆస్థిని రూ 80 లక్షలకు వ్రాయించుకుని ఆ కుటుంబ యజమాని చావుకి కారణమయ్యాడని. అంతేకాకుండా అనేక కుటుంబాలలో చిచ్చుపెట్టి వారి ఆస్థులను వ్రాయించుకున్నా



డని గ్రామంలో పంచాయితీ మెంబరుగా పోటీచేసి ఓడిపోయిన ప్రకాష్ అనే టిడిపి కార్యకర్త ఇంటికి ఈవ్యక్తి సైలెన్సర్లు తీసేసిన ట్రాక్టర్లతో హడావిడి చేసి ఒక చూడి గేదె, దూడ చనిపోవడానికి కారకుడయ్యాడని అసలు మానవత్వం లేని ఈ వ్యక్తి దుర్మార్గంగా గత ఐదేళ్ళ కోట్లాది రూపాయిలు దోచుకుని ఈరోజు పాపప్రక్షాళణ కోసమే ఈ శివాలయం నిర్మించడం జరిగిందని ఆయన అన్నారు ఈ ఘటన పూర్తిగావైయస్సార్ సిపి కుట్రలో భాగమే అని దేవుళ్ళతో ఆడుకోవడం మాజీ ఎమ్మెల్యేకి ఇప్పుడు కొత్త ఏమీ కాదని గతంలో కూడా ఇలా దేవుళ్లతో ఆడుకోవడం జరిగిందని ఇప్పుడు మళ్లీ కొత్త ఆట మొదలు పట్టాడని ఆయన ఎద్దేవా చేశారు.

సూర్య



## శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి

# బాధ్యత నాదే : ఎమ్మెల్యే విజయ్ చంద్ర

**పార్వతీపురం ఫిబ్రవరి 19 సూర్య న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా, బలిజిపేట మండల కేంద్రంలోని 156 సంవత్సరాల నాటి పురాతన దేవాలయం అభివృద్ధి బాధ్యతను తానే చేపడతామని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. ఈ ఆలయంలో 12 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసి ప్రభుత్వ నిధులు, ప్రజల అభీష్టం మేరకు అభివృద్ధి చేస్తామని ఆణువంశ ధర్మకర్త మండలికి ఆయన హామీ ఇచ్చారు. బుధవారం ఆలయాన్ని ఆయన టిడిపి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలతో మాట్లాడారు. ఆలయం అభివృద్ధికి చేయాల్సిన పనుల గురించి అర్చకులు హరికృష్ణమాచార్యులని అడిగి తెలుసుకొన్నారు. ఆలయ పరిధిలోని దేవుని ఆస్తులు, రాబడులు గురించి ట్రెస్ట్ సభ్యులను అడిగి తెలుసుకొన్నారు. ప్రజలు సహకరిస్తే ప్రభుత్వ సహకారంతో ఆలయాన్ని సుందరీకరనతో అభివృద్ధి చేస్తామన్నారు. గురువారం ఎండోమెంట్ శాఖ ఇంజనీరింగ్ అదికారులను పంపించి ఎస్టిమేట్లు వేయిస్తామన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగనాన్ని, బంగ్లాను, పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మెంబెర్ శ్రీధర్, తెదేపా మండల అధ్యక్షులు వేణుగోపాలనాయుడు, బీ సీ సెల్ అధ్యక్షులు బీ. రామ్మోహన్‌నాయుడు,పెద్దపాపినాయుడు, గొట్టపు వెంకటనాయుడు, అర్చకులు పాల్గొన్నారు.





## ఘనంగా ప్రకాష్ నగర్‌లో...

# చత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు

**మిర్యాలగూడ టౌన్ ఫిబ్రవరి 19 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ పట్టణంలోని ప్రకాష్ నగర్ తొమ్మిదవ వార్డులో చత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన తేలుకుంట్ల శేఖర్,చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజా కార్యక్రమం నిర్వ హించడం జరిగింది.అనంతరం వారు మాట్లాడారు.హిందూ వాహిని కార్యకర్తలను ఉద్దేశిస్తూ 500 ఏళ్లనాడు ఆ మరాఠా యోధుడు హిందూ సామ్రాజ్యాన్ని ఏవిధంగా కాపాడాడు.తన సైనికులకు ఎటువంటి శిక్షణను ఇచ్చాడు.హిందూసమాజాన్ని ఎలా సంఘటితం చేయాలి.చత్రపతి శివాజీ నుంచి మనం ఎలా ప్రేరణ పొందాలి అనే విషయాలపై కార్యకర్తలను ఉద్దేశిస్తూ ప్రసంగించారు.వార్డ్ కార్యకర్తలు దేశభక్తిని,హిందూ శక్తిని చాటుకుని మేమంతా శివాజీ వారసులమంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలోతేలుకుంట్ల శేఖర్,జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు కొరుపుల యాదగిరి,జిల్లా చేనేత సెల్ కో కన్వీనర్ చిట్యాల సత్యనారాయణ,130 బూత్ అధ్యక్షులు మహేశ్వరం విజయ్,131బూత్ అధ్యక్షులు తేలుకుంట్ల కిరణ్,చత్రపతి శివాజీ వారసులు,హిందూ వాహిని కార్యకర్తలు,ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు



## రంజాన్ పండుగా ఏర్పాట్లుపై

# ఎమ్మెల్యే బీవీ సమీక్షా

**ఎమ్మిగనూరు టౌన్ ఫిబ్రవరి 19 సూర్య న్యూస్** త్వరలో రంజాన్ మాసం ఉపవాసాలు ప్రారంభం అవుతున్న సందర్బంగా ఎమ్మిగనూరు పట్టణంలోని వివిధ మసీదుల పెద్దలతో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. వివిధ మసీదుల వద్ద నెలకొన్న సమస్యల గురించి ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. పై తెలిపిన సమస్యలను రంజాన్ మాసం ప్రారంభం కాకముందే పనులను ప్రారంభించి పూర్తి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. నీటి సమస్య, ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని మసీదుల వద్ద షెడ్డులు నిర్మాణం, ప్రతి రోజు పరిశుభ్రత, విద్యుత్ దీపాలు ఏర్పాటు, పోలీసుల బందోబస్త్, వాటర్ ట్యాంకర్స్ ఏర్పాటుకు వేగవంతంగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ వహిద్ హుసేన్, డిఎండబ్ల్యూఓ సబియా పర్వీన్, డియస్పీ ఉపేంద్ర బాబు, పట్టణ మరియు గ్రామీణ సీఐలు, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, టీడీపి మైనార్టీ సెల్ అధ్యక్షులు హుసేన్ పీరా, ఆయా మసీదుల పెద్దలు, ముస్లిం మైనార్టీలు, నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# భాష్యం పాఠశాల పైన చర్యలు తీసుకున్న మండల విద్యాశాఖ అధికారి

**హిందూపురం ఫిబ్రవరి 19సూర్య న్యూస్ :** ప్రభుత్వఅనుమతి లేకుండా పాఠశాలలో ఎల్ కె జి, యూ కె జి నిర్వహించడం చట్ట విరుద్ధం అనిఎం ఈ ఓ గంగప్ప బుధవారం పట్టణం లోని బాష్యం పాఠశాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు బాబావలి, చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా హిందూపురం పట్టణంలో భాష్యం పాఠశాల యాజమాన్యం యూకేజీ ఎల్ కె జీ విద్యార్థులకు ప్రభుత్వా లేకుండా తరగతులు నిర్వహిస్తున్నారని గతంలో ఎం ఈ ఓ కు వినతి పత్రం ఇవ్వగా దానిపై విచారణ చేసి ప్రభుత్వ అనుమతులు లేకుండా భాష్యం పాఠశాల యాజమాన్యం యూకేజీ, ఎల్ కె జీ తరగతులు నిర్వహిస్తున్నారని స్వయంగా ఆయన చూడగా ఎంఈఓ గారు స్పందిస్తూ తరగతులు నిర్వహిస్తున్న విద్యార్థులకు ప్రిన్సిపాల్ కు ఈ పాఠశాలకు యూకేజీ ఎల్ కె జీ నడపడానికి ఎలాంటి



అనుమతులు లేవని అనుమతులు తీసుకున్న తర్వాత యూకేజీ ఎల్కేజీ పాఠశాల నిర్వహణ చేయాలని వారు తెలియజేశారు. అదేవిధంగా ఎంఈఓ గంగప్ప కలుగచేసుకుని ప్రిన్సిపల్ ని వెంటనే మీరు విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ చేసి పాఠశాలలో ఉన్న విద్యార్థులకు ఇండ్లకు పంపించాలని తెలిపారు.లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు .మరిన్ని పాఠశాల లు ఈ రకంగా ప్రభుత్వ నిబంధన పాటించకుండా నిర్వహిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ నాయకులు హసేన్ విశ్వనాథ్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## చెత్తను ఎక్కడపడితే అక్కడ వేస్తే...

# చట్టపరమైన చర్యలు

**పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్**

**మహానంది ఫిబ్రవరి 19సూర్య న్యూస్:** దుకాణం దారులు చెత్తను ఎక్కడ పడితే అలా వేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి ముహమ్మద్ ఇర్ఫాన్ పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం గాజుల పల్లె గ్రామ పరిధిలోని నంద్యాల– గిద్దలూరు జాతీయ రహదారి, మహదేవపురం వెళ్లే రహదారి వద్ద ఉన్న దుకాణం దారులకు నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్క దుకాణం దారుడు తడి చెత్త, పొడి చెత్త డబ్బాలను ఏర్పాటు చేసుకొని అందులోనే వేయాలన్నారు. ఆ డబ్బాలలోని చెత్తను పంచాయతీ వారు కేటాయించిన వాహనం వచ్చినప్పుడు అందులోనే వేయాలన్నారు. రోడ్డుపై చెత్తను ఇష్టానుసారంగా వేయరాదని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అసంపూర్తిగా ఉన్న ఆర్ అండ్ బి డ్రైనేజీ నందు, మురుగునీరు వదలరాదన్నారు. ఒకవేళ దుకాణం దారులు చెత్తను ఇష్టానుసారంగా రోడ్లపై వేసినట్లయితే, గ్రామపంచాయతీ వారిచే చెత్తను శుభ్రపరిచి, ఆ అయ్యే ఖర్చును ఆ దుకాణం దారుడే భరించాలన్నారు.ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా చేస్తే, పంచాయతీరాజ్ సెక్షన్93,94, సబ్ సెక్షన్ (డి) 96,98 268 చట్ట ప్రకారం, 10 వేల నుంచి లక్ష రూపాయల వరకు జరిమానాలు విధించడమే కాకుండా, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ లింగమయ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, పంచాయతీ సిబ్బంది రమణ, ఇతరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాల పట్ల అవగాహన సదస్సు

**మంత్రాలయం ఫిబ్రవరి 19 సూర్య న్యూస్** మండల కేంద్రమైన మంత్రాలయం లో హైస్కూల్లోని విద్యార్థులకు బుధవారం సైబర్ నేరాల పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ముందుగా మంత్రాలయం సిఐ రామాంజులు మాట్లాడుతూ ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు హైస్కూల్లోని విద్యార్థులతో మాట్లాడుతూ లోన్ యాప్స్, మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యాశ కు పోయి మోసపోవద్ద ని తెలిపారు. తెలియని లింక్‌పై క్లిక్ చేయవద్ద ని ఓటిపిలు చెప్పవద్దని తెలిపారు. సైబర్ నేరాల మోసానికి గురైతే వెంటనే స్థానిక పోలీసులకు కంప్లీట్ చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో మంత్రాలయం సిఐ రామాంజులు, విద్యార్థులు టీచర్లు పాల్గొన్నారు.



# పేదలపట్ల ఉదారత

**గొడుగులు, స్టీలు గ్లాసులు అందజేసిన హెడ్ కానిస్టేబుల్**

**పార్వతీపురం ఫిబ్రవరి 19 సూర్య న్యూస్ :** పార్వతీపురం టౌన్ పోలీస్ స్టేషన్లో వృద్ధ మిత్ర కోఆర్డినేటర్ గా విధులు నిర్వర్తిస్తున్న హెడ్ కానిస్టేబుల్ కొమిరి కృష్ణమూర్తి ఎప్పటిలాగే పేదలపట్ల ఉదారత చాటుకున్నారు. ప్రతి నెల తన జీతంలో కొంతబాగాన్ని పేదలకు కేటాయించి సేవా కార్యక్రమాలు చేపడుతున్న విషయం తెలిసిందే. దీనిలో భాగంగా బుధవారం పార్వతీపురం మండలం, డోకిసిల గిరిజన గ్రామానికి చెందిన 50 మంది వృద్ధులుకు, దివ్యాంగులకు ,మహిళలుకు గొడుగులు , స్టీలు గ్లాసులు పార్వతీపురం రూరల్ సి.ఐ ఎస్. గోవింద రావు, ఎస్సై బి. సంతోషి ఆధ్వర్యంలో అందజేశారు.ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ కొమిరి. కృష్ణమూర్తి కి పలువురు అభినందించారు.




## పోలం ఉన్న రైతులు విశిష్ట సంఖ్య నెంబర్

# నమోదు చేసుకోవాలి

**మండల వ్యవసాయ అధికారి శివ శంకర్**

**హలహర్వి ఫిబ్రవరి 19 సూర్య న్యూస్** పోలం ఉన్న రైతులు విశిష్ట సంఖ్య ను నమోదు చేసుకోవాలని మండలం వ్యవసాయధికారి శివ శంకర్ అన్నారు.బుధవారం హలహర్వి మండలం గూళ్యం గ్రామం రైతు సేవా 1,2 కేంద్రంలో పోలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ ఆధునికీకరణ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం 14 అంకెలు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య (యూనిక్ ఐడి)ని ఆధార్ కార్డు తరహాలో అందుతుంది అన్నారు.ఈ కార్డు కలిగిన రైతులకు కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా పథకాలు రాయితీలు పెట్టుబడి సాయం, పంటల బీమా , కనీసం మద్దతు ధర, అన్నదాత సుఖీభవ మరియు విత్తనాలు, పురుగు మందులు ఎరువులు,రైతుకు సబ్సిడీ పథకాలన్నీ కూడా ఈ కార్డు ఉంటేనే వర్తిస్తాయి.రైతులు పట్టాదారు పాస్ పుస్తకం లేక 1బి, ఆధార్ కార్డ్ మరియు ఆధార్కు లింక్ అయినా మొబైల్ ఫోన్ తీసుకొని వెళ్తే రైతుకు గుర్తింపు కార్డు ఇవ్వబడును.ఒకవేళ రైతులు ఆధార్ నెంబరుకు పటాదారు పాస్ బుక్ కు లింకు కాకపోతే మీసేవ దగ్గరికి వెళ్లి ఆధార్ కు మొబైల్ నెంబర్కు లింకు చేసుకొవాలి సూచించారు. రబి సీజన్లో వేసిన ప్రతి రైతు తమ పంటలను పంట నమో చేయించుకుని ఈకేవైసి తప్పకుండా చేసుకోవాలి.ఈ కార్యక్రమానికి విఏఏలు, గురు స్వామి మరియు రాజేష్ ఎఈఓ శ్రీకాంత్ మరియు రైతులు పాల్గొన్నారు.



## ప్రారంభమైన మహాశివరాత్రి...

# శివదీక్షా జ్యోతిర్ముడి సమర్పణ

**శ్రీశైలం(దేవస్థానం) ఫిబ్రవరి 19 సూర్య న్యూస్ :**





మహాశివరాత్రి శివదీక్షా జ్యోతిర్ముడి సమర్పణ కార్యక్రమం ఈ బుధవారం ప్రారంభమైంది. భక్తుల సౌకర్యార్థం మార్చి 5 తేదీ వరకు దీక్షావిరమణ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. జనవరి 19 తేదీన శివమండల దీక్షను, జనవరి 8వ తేదీన అర్థమండలదీక్షను స్వీకరించిన భక్తులు ఈ దీక్షా విరమణ సమయంలో జ్యోతిర్ముడిని (ఇరుముడిని) సమర్పిస్తారు.ఈ జ్యోతిర్ముడి సమర్పణను పురస్కరించుకుని బుధవారం ఉదయం మనోహర గుండం వద్ద శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో ఆశీనులను చేయించి విశేష పూజాదికాలు జరిపించబడ్డాయి.తరువాత శ్రీ స్వామి అమ్మవార్లను రథవీధిలో మంగళవాయిద్యాల నడుమ వేదమంత్రాలతో ఊరేగింపుగా తీసుకొని వెళ్లి శివదీక్షా శిబిరాలలో వేంచేపు చేయించడం జరిగింది. అనంతరం దీక్షా శిబిరాలలో శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు షోడశోపచారాలతో పూజాదికాలు నిర్వహించబడ్డాయి. శివదీక్షా జ్యోతిర్ముడి సమర్పణ కార్యక్రమం పూర్తి అయ్యేంతవరకు కూడా శిబిరాలలోని దేవతామూర్తులకు త్రికాలాలలో శాస్త్రోక్తంగా పూజాదికాలు జరుపబడతాయి. అనంతరం దీక్షా శిబిరాలలోని హోమగుండానికి అర్చక స్వాములు శాస్త్రోక్తంగా పూజలను జరిపించి హోమాగ్నిని ప్రజ్వలింపజేశారు. తరువాత శివదీక్షాధారులు నమశ్శివాయ పంచాక్షరీ నామస్మరణతో శివదీక్షా జ్యోతిర్ముడి సమర్పణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో జ్యోతిర్ముడి సమర్పణానంతరం ఆవునెయ్యి, నారికేళం మొదలుగాగల ద్రవ్యాలను హోమగుండంలోకి ఆహుతిగా భక్తులు సమర్పించడం జరుగుతోంది. కాగా శివదీక్షను స్వీకరించిన భక్తులకు చంద్రవతి కల్యాణమండపం నుండి ఆలయ తూర్పు మాడవీధి ద్వారా ప్రత్యేకదర్శనము క్యూలైన్ ద్వారా నిర్ణీత వేళలలో స్వామివార్ల దర్శనం కల్పించబడుతుంది. అధిక సంఖ్యలో దీక్షావిరమణ చేసే భక్తుల కోసం మూడు వంతులుగా పలువురు సిబ్బందికి ప్రత్యేక విధులను కేటాయించబడ్డాయి. ఈ సిబ్బంది అంతా శివదీక్షా శిబిరాలలో నిరంతరం ప్రత్యేక విధులు నిర్వహిస్తారు.కాగా మన పురాణాలలోను, వ్యావహారిక గాథల్లోనూ ఈ శివదీక్షా ప్రాశస్త్యం ఎంతగానో చెప్పబడింది. చారిత్రకంగా కూడా ఈ శివదీక్షకు ఆధారాలు ఉండటం విశేషం. బాదామి చాళుక్య రాజైన రెండవ విక్రమాదిత్యుడు ఆంగ్లశకం 660 సంవత్సరంలో శివమండల దీక్షను స్వీకరించినట్లు గాను మరియు దీక్షను ఇచ్చిన శివగురువు సుదర్శనాచార్యునికి వంగూరు సీమలోని (నేటి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా) ఇపరుంకల్ అనే గ్రామానికి గురుదక్షిణగా ఇచ్చినట్లుగాను, అలంపూరు మండలంలోని ఆముదాలపాడులో లభించిన విక్రమాదిత్యుని తామ్రశాసనం చెబుతోంది.ఈ కార్యక్రమములో సహాయ కార్యనిర్వహణాధికారి ఎం. హరిదాసు, స్వామివార్ల ఆలయ ప్రధానార్చకులు కె. శివప్రసాద్ స్వామి, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

సూర్య



### జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# చత్రపతి శివాజీ జన్మదిన వేడుకలు

**డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్**

**మిర్యాలగూడ టౌన్ ఫిబ్రవరి 19 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ పట్టణంలో జనయేత్రి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జన్మదిన





వేడుకలు నిర్వహించారు.వారు ఈ సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిబ్రవరి 19,1630న జన్మించిన ఛత్రపతి శివాజీ మహారాజ్, మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన దార్శనిక నాయకుడు. గెరిల్లా యుద్ధవ్యూహాలు, పరిపాలనా సంస్కరణలు,మత సహనానికి ప్రసిద్ధి చెందిన ఆయన బలమైన,న్యాయమైన పాలనను స్థాపించారు. ఆయన ధైర్యం,న్యాయ పాలన యొక్క వారసత్వం భారతదేశం అంతటా తరతరాలుగా స్ఫూర్తినిస్తూనే ఉంది.మొఘలుల పెద్ద సైన్యాలను అణచివేయడానికి శివాజీ గెరిల్లా యుద్ధ వ్యూహాలను ఉపయోగించాడు. భారతదేశ పశ్చిమ తీరాన్ని రక్షించడానికి బలమైన నౌకాదళాన్ని ఏర్పాటు చేయడం అతని కొత్త సైనిక వ్యూహాలలో ఉంది. మొఘలుల సామ్రాజ్యంపై అతని యుద్ధం అద్భుతమైన విజయాలతో వచ్చింది.శివాజీ తన అసాధారణ మత సహనానికి ప్రసిద్ధి చెందాడు. ఇది అతని కాలంలో చాలా అరుదు.అతను అన్ని విశ్వాసాలను గౌరవించాడు, వారి మతంతో సంబంధం లేకుండా ప్రార్థనా స్థలాలు రక్షించబడేలా చూసుకున్నాడు.మరాఠా సమాఖ్య మంత్రివర్గం,మరాఠా హృదయ భూభాగంలో మంచి పాలనా పద్ధతులను అమలు చేసినందుకు,అలాగే మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా సైనిక ప్రచారాలను విజయవంతం చేసినందుకు ఈ అష్ట ప్రదానములు వ్యవస్థ ఘనత పొందింది అన్నారు. ఈ కార్యక్రమంలో జనయేత్రి ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

### ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్బంగా

### పాండురంగస్వామి గోశాలకు ఫ్యాన్లు అందించిన

# స్ఫూర్తి సేవా సమితి

**డోన్ ఫిబ్రవరి 19 సూర్య న్యూస్** కర్నూలు జిల్లా పెద్దటేకూరు గ్రామ శివారులో వెలసిన రుక్మిణీ సాహిత పాండురంగ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాండురంగ






స్వామి గోశాల కు వేసవి కాలన్ని దృష్టిలో వుంచుకొని గోవులకు చల్లని గాలి వుండాలనే ఉద్దేశంతో స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో స్ఫూర్తి దాతల సహకారం ఫ్యాన్లను ఇప్పించారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జన్మదిన సందర్భంగా ఈ ఫ్యాన్లు స్ఫూర్తి సభ్యులు పాండురంగ స్వామి దేవస్థానం పీఠాధిపతి ఎల్లప్పస్వామికి అందించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి ఎల్లప్ప స్వామి మాట్లాడుతూ గోమాత సకల దేవతలకు నిలయమని గోవులకు సేవా చేయడం చాల శుభకరమని వేసవి తాపం నుంచి గోమాతలను కాపాడడానికి మంచి ఫ్యాన్లు ఇచ్చిన స్ఫూర్తి దాతలకు, సేకరించిన స్ఫూర్తి సేవా సంస్థ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్ఫూర్తి సేవా సంస్థ అధ్యక్షులు స్ఫూర్తి మధు మాట్లాడుతూ స్ఫూర్తి సంస్థ ఆధ్వర్యంలో మేము సేవా కార్యక్రమాలకు చేయూతనిస్తున్న దాతలకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. గోమాత సేవలో ప్రతి ఒక్కరు తరించాలని ఛత్రపతి శివాజీ మహారాజ్ జన్మదిన సందర్భంగా దాతలు ఇచ్చిన ఈ ఫ్యాన్లను దేవస్థానం గోశాలకు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి సేవా సంస్థ సభ్యులు చంద్ర, భాస్కర్, మోహన్ రెడ్డి, నారాయణ స్వామి, మరియు వెల్దుర్తి హెల్పింగ్ హాండ్స్ సేవా సంస్థ అధ్యక్షులు హరి సింహానాయుడు, వైద్యం రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర బడ్జెట్ పై రేపు

# సిపిఎం నిరసన

**పార్టీ మండల కార్యదర్శిగా కామ్రేడ్ రంగప్ప ఎన్నిక**

**సోమందేపల్లి జనవరి 19 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో బుధవారం కొండా వెంకటేష్ అధ్యక్షతన పాత్రికేయుల సమావేశం



ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నూతన మండల కార్యదర్శి వడ్డే రంగప్ప మాట్లాడుతూ పార్టీ జిల్లా కమిటీ పిలుపుమేరకు రేపు అనగా గురువారం నిరసన వ్యక్తం చేయడం జరుగుతుందని కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ వల్ల రాష్ట్రం తో పాటు జిల్లాకు కూడా మోసం జరిగిందని పెద్దలకు రాయితీలు పేదలకు అప్పులు అన్న చందనంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయని ఉపాధి హామీ పథకం పని దినాలు, కూలి రేట్లు పెంచాలి ఆహార సబ్సిడీ లో వ్యవసాయ నిధులు పెంచాలి, తదితర ప్రజా శ్రేయస్సు కొరకు రేపు నిరసన తెలియజేయడం జరుగుతుందనీ ఈ నిరసన కార్యక్రమంలో ప్రజలు కూడా పెద్ద ఎత్తున పాల్గొనాలని పేర్కొన్నారు. గత రెండు రోజులు క్రితం నిర్వహించిన సమావేశంలో సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు సమక్షంలో స్థానిక పార్టీ శాఖలో జరిగిన సభ్యుల సమావేశంలో సభ్యుల ఏకాభిప్రాయం మేరకు నన్ను మండల పార్టీ కార్యదర్శిగా ఎంపిక చేసినందుకు రాష్ట్ర జిల్లా నాయకులతోపాటు స్థానిక పార్టీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.పార్టీ నా మీద పెట్టుకున్న విశ్వాసం మేరకు రాబోవు కాలంలో పార్టీ విస్తరణ పెంచడానికి మండలంలోని చేనేత కార్మికులు , ఉపాధి కూలీలు , భవన నిర్మాణ కార్మికులు , రైతాంగ సమస్యల పరిష్కారం మీద శక్తి వంచన కృషి చేస్తానని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు హనుమయ్య, కొండా వెంకటేష్,మాబు, రామకృష్ణప్ప, నాగభూషణ, నాగరాజు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా స్వస్థ గ్రూప్స్ సాయిరాం హాస్పిటల్ ను ప్రారంభం

**ప్రైవేట్, ప్రభుత్వ వైద్యులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి**

**ఇలాంటి వైద్యశాలలు ఎన్ని వచ్చిన అన్ని సదుపాయాలు కల్పిస్తాం...డయాలసిస్ యూనిట్ ఏర్పాటుకు కృషి పట్ల సంతోషం**

**గుండెపోటు నివారణకు ఇంజక్షన్లు అందుబాటులోకి తెస్తాం..గత వైసిపి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ బిల్లులు పెండింగ్ పెట్టింది**

**కూటమి ప్రభుత్వం బకాయిలు విడుదల చేసింది...త్వరలోనే ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రి ప్రారంభిస్తాం:ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి**

**ఎమ్మిగనూరు టౌన్ ఫిబ్రవరి 19 సూర్య న్యూస్** పట్టణంలో వీవర్స్ కాలనీ అధునాతనమైన సదుపాయాలతో ఏర్పాటు చేసిన స్వస్థ గ్రూప్స్ సాయిరాం నర్సింగ్ హోమ్ హాస్పిటల్ ను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి బుధవారం అట్టహాసంగా ప్రారంభించారు. ప్రత్యేక పూజలు చేసి, ఎమ్మెల్యే చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం హాస్పటల్లో ఏర్పాటు చేసిన సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం, ప్రైవేట్ వైద్యులు ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలకు సేవలు అందించాలన్నారు. సేవాభావంతో ముందుకెళ్లాలన్నారు. ఇలాంటి వైద్యశాలలు ఎన్ని వచ్చినా తాము ఎల్లప్పుడూ సహకరించి అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. ప్రజలకు మంచి వైద్యం అందించి హాస్పిటల్కు మంచి పేరు తీసుకురావాలన్నారు. గుండెపోటు నివారణకు ఇంజక్షన్లు అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు. దీని ద్వారా గుండెపోటు నివారణకు తక్షణమే ఇంజక్షన్ ఇచ్చి ప్రాణాలు కాపాడుతామన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ బిల్లులు









పెండింగ్లో పెట్టింది ప్రజలంతా తెలుసుకొని, కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ బిల్లులు అన్నిటిని విడుదల చేయడం జరిగిందన్నారు. స్వస్థ గ్రూప్ స్టార్ కేర్ యాజమాన్యం ఎమ్మిగనూరులో అదునాతమైన పరికరాలతో హాస్పటల్ ను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. ముఖ్యంగా ఈ ఆసుపత్రిలో డయాలసిస్ యూనిట్ ను కూడా ఏర్పాటు చేస్తామనడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తల్లం శబరి గిరీష్, సామాజిక, పారిశ్రామిక వేత్త శేఖర్ అన్న , డిఎస్పి ఉపేంద్ర బాబు, సిఐలు శ్రీనివాసులు, మధుసూదన్, గోనెగండ్ల సిఐ గంగాధర్, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, గ్రూప్ సభ్యులు జహీర్, నరసింహ గౌడ్, కే. ఎస్ శివన్న, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, వివిధ హాస్పిటల్స్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో

# సైబర్ నేరాల పట్ల అవగాహన సదస్సు

**సి.బెళగల్ ఫిబ్రవరి 19 సూర్య న్యూస్** మండల కేంద్రమైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు బుధవారం సైబర్ నేరాల పట్ల అవగాహన సదస్సు



నిర్వహించారు. సైబర్ నేరాల గురించి సి.బెళగల్ ఎస్సై తిమ్మారెడ్డి మాట్లాడుతూ ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు గురుకుల పాఠశాల విద్యార్థులతో మాట్లాడు తూ లోన్ యాప్స్, మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యాశకు పోయి మోసపోవద్దని తెలిపారు. తెలియని లింక్పై క్లిక్ చేయవద్దని ఓటి పిలు చెప్పవద్దని తెలిపారు. తెలియని వ్యక్తుల నుండి వీడియో కాల్స్ వస్తే లిఫ్ట్ చేయవద్దని , అలాంటి వీడియో కాల్స్ లిఫ్ట్ చేస్తే వారు నగ్నంగా ఉండి కాల్ రికార్డింగ్ చేసి బెదిరిస్తారని, ఆన్లైన్ గేమ్స్ బెట్టింగులు పెద్ద స్కాం అంటివని అలాంటి వాటికి దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు.సైబర్ నేరాలపై ఫిర్యాదు కొరకు ఫోన్ చేయవలసిన నెంబర్ 1930, ఈ నెంబర్ ను అందరు గుర్తుంచుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు, సైబర్ నేరాల మోసానికి గురైతే వెంటనే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సి.బెళగల్ ఎస్సై తిమ్మారెడ్డి ,ఎంఈఓ ఆదం భాష గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ బలరాం, పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# జగన్ వ్యాఖ్యలు అభ్యంతరకరం, ఆక్షేపనీయం

**కాంగ్రెస్ ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి**

**వేంపల్లె ఫిబ్రవరి 19సూర్య న్యూస్:** పోలీసులు, అధికారులపై వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరం, ఆక్షేపనీయమని కాంగ్రెస్ రాష్ట్ర ముఖ్య



అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ పార్టీకి చెందిన వల్లభనేని వంశీని పరామర్శించేందుకు తప్పు కాదని, అయితే అక్రమ కేసు, వంశీ సచ్చీలుడని వెనకేసుకు రావడం సమంజసం కాదన్నారు. కేసు అక్రమమా, సక్రమమా అనేది కోర్టులో తేలుతుందని తులసిరెడ్డి అన్నారు. వంశీపై అనేక కేసులు ఉన్నాయని, గతంలో టిడిపి నాయకుల మీద నోరు పారేసుకున్న విషయం అందరికీ తెలిసిందేనని, వైఎస్ జగన్ పోలీసులు, అధికారులపై నోరు పారేసుకోవడం సమంజసం కాదన్నారు. నడిరోడ్డుపై బట్టలూడదీసి నిలబెడతాం అని వ్యాఖ్యానించడం ఆక్షేపనీయమన్నారు. నోటి దూల, నోటి దురుసు తప్ప మరేమీ కాదని, మొరిగే కుక్కలు కరవవు, కరిచే కుక్కలు మొరగవు అన్న సామెత గుర్తుకొస్తోందన్నారు. మళ్లీ నేనే వస్తా..మీ అంతు చూస్తా అని జగన్ చేసిన వ్యాఖ్యలను తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో జగన్ గెలవడమే కష్టమని, పులివెందుల నియోజకవర్గంలో ఇటీవల జరిగిన నీటి సంఘాల ఎన్నికల్లో వైకాపా పోటీ పెట్టలేక పోయిన విషయాన్ని తులసిరెడ్డి గుర్తు చేశారు. ఇప్పటికైనా నోటి దూల తగ్గించాలని తులసిరెడ్డి సూచించారు.

### సంపూర్ణ చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దవలసిన బాధ్యత

# కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్ లేదే

**: ఇఒఆర్డి ఎం ఎస్ ఎన్ రెడ్డి**

**పెదపూడి ఫిబ్రవరి 19 సూర్య న్యూస్:** కాకినాడ జిల్లా పెదపూడి మండలం పెదపూడి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ విస్తరణ అధికారి ఎమ్మెస్సార్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు అవగాహన సదస్సు



నిర్వహించారు ఈ సందర్భంగా ఎం ఎస్ ఎన్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలోనూ చెత్త సమస్య లేకుండా ప్రజారోగ్యం కాపాడటం మరియు చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు అన్నీ కూడా పనిచేసే విధంగా కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని దీనికి సంబంధించి ఇంజనీరింగ్ అసిస్టెంట్లు బాధ్యతాయుతంగా పనిచేయాలని లేని ఎడల కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని క్లాత్ మిత్ర ద్వారా ఇంటి నుండి తడి చెత్త పొడి చెత్త సేకరించి వాటిని సంపద తయారీ కేంద్రానికి తీసుకువెళ్లి తడి చెత్తను వర్మీ కంపోస్ట్ పొడిచేతను రీసైకిలింగ్ చేయడం గ్రామమంతా పరిశుభ్రంగా ఉంచి డ్రెయిన్లో చెత్త వేయకుండా ఉండటమే కాక ఏ విధమైన సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ప్రజలందరూ ఆరోగ్యవంతమైన జీవనం గడిపే విధంగా పంచాయతీ కార్యదర్శులు పారిశుద్ధ్య కార్మికులు చర్యలు తీసుకోవాలన్నారు అదేవిధంగా ప్రజలు కూడా సహకరించాలని ఆయన తెలిపారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తూ పేపర్ సంచులను లేదా గుడ్డ సంచులను వాడాలని ఆయన సూచించారు. ప్రతి గ్రామంలోనూ ప్రతి వీధిలోను గ్రామసభలు నిర్వహించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని గ్రామంలో ఎక్కడ కూడా చెత్త ఉండకూడదని ఏ విధమైన పెంట కుప్పలు కనబడకూడదని తద్వారా దోమల నివారణ జరుగుతుందని పై అధికారులు చెప్పిన సూచనల ప్రకారం ప్రతి గ్రామంలోనూ సంపూర్ణ చెత్త రహిత గ్రామాలుగా తయారు చేయాలని కార్యదర్శులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు.

### కస్తూర్బా గాంధీ విద్యార్థులకు

# వాటర్ ఫిల్టర్ ట్యాంక్ పంపిణీ

**చిలమత్తూరు (రూరల్) ఫిబ్రవరి 19 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యార్థులకు బుధవారం రోజు విద్యార్థి తల్లిదండ్రులు మరియు పాఠశాల కమిటీ సభ్యులు తరఫున వాటర్ ఫిల్టర్ ట్యాంకును స్కూల్ యాజమాన్యం కు అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ ఎస్ ఓ సునిత మాటా ్లడుతూ విద్యార్థులుజబ్బుల బారిన పడకుండా ముందు జాగ్రత్త





చర్యగా విద్యార్థి తల్లిదండ్రులు కమిటీ మీటింగ్ లో తెలియజేయడం వల్ల వెంటనే స్పందించిన విద్యార్థి తల్లిదండ్రులు వాటర్ ఫిల్టర్ ట్యాంకును అందజేయడం చాలా సంతోషంగా ఉందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో టీచర్స్,విద్యార్థి తల్లిదండ్రులు, విద్యార్థులు, స్కూల్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హంద్రీనీవా కాలువ సామర్థ్యం పెంచాలి

**పదివేల క్యూ సెక్కులకు పెంచి ఆయకట్టుకు నీరు అందించాలి... నీటిని స్థిరీకరించాలి:జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ డిమాండ్**

**శ్రీ సత్యసాయి బ్యూరో ఫిబ్రవరి 19 సూర్య న్యూస్** హంద్రీనీవా కాలువ సామర్థ్యం పెంచి చివరి ఆయకట్టు వరకు నీళ్లు అందించాలని శ్రీ సత్య సాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలలో ఆయకట్టుకు నీరు ఇస్తామని వాగ్దానం చేశాడన్నారు. అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఇప్పుడు మాట మారుస్తున్నారన్నారు. పదివేల క్యూసెక్కుల సామర్థ్యంతో కాలువ వెడల్పు చేసి ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని ,30 లక్షల మందికి తాగునీరు, సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.50 సంవత్సరాలుగా పోరాడుతున్న ఆయకట్టు వరకు సాగునీరు అందించడం లేదన్నారు. హంద్రీనీవాకు సంబంధించి కాంక్రీట్ లైనింగ్ చేపట్టి రైతులను నష్టాలకు గురి చేస్తే సీపీఐ పార్టీ ఉద్యమాలకు సిద్ధమవుతుందన్నారు.మొదటి దశలో 14 టిఎంసిల నీటిని వాడుకోవలసి ఉండగా, కాలువ సామర్థ్యం లేక రైతుల తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారన్నారు. హంద్రీనీవా కాలువ విషయంలో ఎందుకు వెనకడుగు వేస్తున్నారన్నారు.చిత్తూరు, కర్నూలు ,అనంతపురం జిల్లా రైతాంగానికి సాగునీరు సాగునీరు అందించే ప్రాజెక్టులపై నిరాశ చూపిస్తున్నారన్నారు.రాయలసీమలోని హంద్రీనీవా సుజల స్రవంతిపై కూటమి ప్రభుత్వం మాటమార్చడం



సరికాదన్నారు. రాయలసీమ ప్రజల మద్దతు కూడగట్టడానికి కూటమి నేతలు హంద్రీనీవా ప్రాజెక్టును తెరమీదకు తెచ్చిన విషయాన్ని విస్మరించడం మంచిది కాదన్నారు. తాము అధికారంలోకి వస్తే హంద్రీనీవా కాలువను పదివేల క్యూసెక్కుల సామర్థ్యానికి పెంచుతామని, చివరి ఆయకట్టుకు నీళ్లు అందిస్తామని కూటమి నేతలు రైతుల నమ్మించి మోసం చేస్తున్నారన్నారు. కర్నూలు జిల్లా మల్యాల నుండి చిత్తూరు జిల్లా కుప్పం వరకు కృష్ణా జలాలు మళ్లించడానికి హంద్రీనీవా సుజల స్రవంతి పథకాన్ని తీసుకొచ్చిన ప్రభుత్వాలు రైతుల ఆశయాలకు అనుగుణంగా పనిచేయడం లేదన్నారు.పెనకచర్ల వరకు కాలువ తవ్వి గోదావరి నీళ్లు ఇస్తామంటున్న ముఖ్యమంత్రి హంద్రీనీవా కాలువ విషయంలో ఎందుకు వెనకడుగు వేస్తున్నారన్నారన్నారు.30 ఏళ్లుగా కృష్ణా జలాలు రాయలసీమకు మళ్లింపు వివాదం కొనసాగుతూనే ఉందన్నారు.ముఖ్యమంత్రులు మారినా రాయలసీమ రైతుల సమస్యలు మారడం లేదన్నారు. అనంతపురం జిల్లాలో శ్రీ కృష్ణదేవరాలం కాలం నాటి చెరువులు నీళ్లు లేక ఎండిపోతున్నాయన్నారు. హంద్రీ నీవా ద్వారా నీటిని మళ్లించి చెరువులు నింపాలన్నారు. రాజకీయ నాయకులు రైతు సంఘాలు ప్రజా ప్రతినిధులు ముందుకు రావాలని కోరుతున్నామన్నారు.హంద్రీనీవా ద్వారా సాగునీరు ,తాగునీరు అందించి రాయలసీమ కరువు ప్రాంతాన్ని ఆదుకోవాలని అన్నారు.హంద్రీనీవా దీర్ఘకాలిక సమస్యగా మారిందని 40 ఏళ్లు గా పోరాటం చేస్తున్న పరిష్కారానికి నోచుకోలేదన్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలో 2లక్షల 60 వేల ఎకరాలకు ఆయకట్టు సాగుకు తాగునీరు సాగునీరు అందించి ఉపకాలువల పనులను తక్షణమే చేపట్టి ఆ తర్వాతే కుప్పంకు నీరు తీసుకుపోవాలన్నారు.100 టీఎంసీ నీటిని కేటాయింపు చేయాలన్నారు.హంద్రీనీవా ఆధునీకరణ పనులు చేపట్టాలి,హంద్రీనీవా ఆధునీకరణ పనులు చేపట్టాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు కావస్తున్న ఇంతవరకు హంద్రీనీవా పనులు చేపట్టడంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. గత ప్రభుత్వం హంద్రీనీవాను పట్టించుకోకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి పంట పొలాలు బీళ్ళుగా మారాయన్నారు. కాలువకు లైనింగ్ నిర్మిస్తే నీటి వృథాను అరికట్టి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించవచ్చు అన్నారు. ప్రధాన కాలువ విస్తరణ, చేపట్టి నీటి వృత్తాను నియంత్రించి రిజర్వాయర్లతోపాటు చెరువులకు నీరు నింపాలన్నారు.

# పట్టభద్రులకు అండగా నిలబడే వ్యక్తి రాజశేఖర్

**శాసనసభ్యులు వనమాడి కొండబాబు**

**కాకినాడ బ్యూరో ఫిబ్రవరి 19సూర్య న్యూస్** పట్టభద్రులకు అండగా నిలబడి వారి సమస్యలపై పోరాడే వ్యక్తి పేరాబత్తుల రాజశేఖర్ అని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సి ఎన్నికల ప్రచారంలో భాగంగా కాకినాడ నియోజకవర్గ శాసన సభ్యులు వనమాడి కొండబాబు మరియు పేరాబత్తుల రాజశేఖర్ సతీమణి పేరాబత్తుల సత్యవేణి ప్రైవేట్ స్కూల్ టీచర్స్ మరియు న్యాయవాదులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ పట్టభద్రులకు అండగా నిలబడే వ్యక్తి పేరాబత్తుల రాజశేఖర్ అని వారి సమస్యల పరిష్కారానికి రాజశేఖర్ కృషి చేస్తారని రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య నిర్మూలనే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం పని చేస్తుందని పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తూ రాష్ట్రంలో భారీ పెట్టుబడులను తీసుకుని రావటానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మొదటి ప్రాధాన్యత ఓటు ను రాజశేఖర్ కు వేసి అత్యధిక ఓట్ల మెజారిటీ తో గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో మల్లాడి రాజు, అపెక్స్ స్కూల్ కరస్పాండెంట్ మహమ్మద్ బేగ్, షేక్ అమీర్ జాన్, ఎయిమ్స్ స్కూల్ కరస్పాండెంట్ రఘు, ఆక్స్ఫర్డ్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీధర్, భాస్కర్ స్కూల్ కరస్పాండెంట్ వెంకట సుబ్బు, చంటి, శకుంతల, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




### జగన్ వ్యాఖ్యలకు దీటుగా కౌంటర్ ఇచ్చిన....

# పులివెందుల తెదేపా ఇంచార్జ్ బీటెక్ రవి

**పులివెందుల ఫిబ్రవరి19సూర్య న్యూస్:** చట్టప్రకారమే మా ప్రభుత్వం వ్యవహరిస్తోంది వంశీ విషయంలో అదే జరిగింది. కక్షసాదింపుగా మా ప్రభుత్వం చేయలేదు. వైసీపీ ప్రభుత్వంలో కడప టౌన్ సిఐగా పనిచేసిన అశోక్ రెడ్డిపై మేము ఎక్కడ కక్షసాధింపు చర్యలు తీసుకోలేదు సీఐ అశోక్ రెడ్డి గత వైసీపీ ప్రభుత్వ ఆదేశాల మేరకే చేశాను తప్ప ఉద్దేశపూర్వకంగా చేయలేదు అని గత ప్రభుత్వంలో సీఐగా చేసిన అతనే చెప్పుతున్నాడు పోలీసులను బెదిరించడం మానుకో అని హితువు పలికారు. ప్రజాస్వామ్యంలో జగన్ చీడ పురుగులాంటి వాడు మగవారి అందాల గురించి మాట్లాడడం సిగ్గుచేటు ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నాం పులివెందులకు ఉప ఎన్నిక వస్తే స్వాగతిస్తాం 60 రోజులు అసెంబ్లీకి పోకుండా ఉంటే అనర్హత వేటు పడుతుంది ఇది చట్టంలోనే ఉంది పులివెందులకు ఉప ఎన్నిక వస్తే అభివృద్ధి జరుగుతుంది అని పులివెందుల ప్రజలు అభిప్రాయపడుతున్నారు జగన్ ఏదో చేస్తాడు అని ఓట్లు వేశాం అని అసెంబ్లీకె పోనప్పుడు పులివెందులకు ఉపఎన్నిక వస్తేనే బాగుంటుంది అని పులివెందుల ప్రజలు ఉన్నారు.



### బీసీ కార్పొరేషన్ లో రుణాల కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి

# ఈనెల 21న ఇంటర్వ్యూలు

**ఆలూరు (రూరల్) ఫిబ్రవరి 19 సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం బిసి కాపు ఈ బి సి ఆర్యవైశ్య బ్రాహ్మణ కులస్తులకు ఆర్థికంగా నిలబడేందుకు వారికి సపోర్టుగా కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేసుకోవాలని దరఖాస్తు చేసుకున్న వారికి ఆలూరు మండలంలోని అభ్యర్థులకు బీసీ కార్పొరేషన్, కాపు కార్పొరేషన్ ఈ బీసీ కార్పొరేషన్ ఆర్యవైశ్య కార్పొరేషన్ బ్రాహ్మణ కార్పొరేషన్లకు సంబంధించిన అభ్యర్థులు చేసుకున్న దరఖాస్తులకు గాను ఈ నెల 21వ తేదీన ఉదయం 10 గంటలకు ఆలూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలో నిర్వహించబడతాయని కార్యాలయ సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా అభ్యర్థులు తమ అర్హత ప్రమాణాల సర్టిఫికెట్లను ఆధార్ కార్డు తదితర సంబంధిత పత్రాలను తీసుకువచ్చి ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఈ ఇంటర్వ్యూలో ఎంపీడీవో సిబ్బంది ఆలూరు ఏపీజీబీ, ఆస్పరి , ఆలూరు ఎస్బిఐ, మొలగవల్లి మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆలూరు బ్రాంచ్ మేనేజర్లు ఇంటర్వ్యూలో పాల్గొంటారని అన్నారు కార్పొరేషన్ రుణాల కొరకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు వారి దరఖాస్తుతో పాటు సంబంధిత సర్టిఫికెట్లు ఫోటో జత చేసి ఇంటర్వ్యూ సమయములో అధికారులకు సమర్పించాలని కోరారు.

# ఆలూరు అభివృద్ధికి తోడ్పాటు అందించండి

**- ఆలూరు తెదేపా సీనియర్ నాయకుడు ఎల్లార్తి మల్లికార్జున**

**హొళగుంద ఫిబ్రవరి 19 సూర్య న్యూస్:** కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతమైన ఆలూరు నియోజకవర్గం ఆలూరు తెదేపా సీనియర్ నాయకులు మల్లికార్జున అన్నారు. ఈ సందర్భంగా బుధవారం విజయవాడలోని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రను గౌర వంగా కలిసి ఆయనకు ఆలూరు నియోజకవర్గం సమ స్యల గురించి వివరంగా వివరించారు. నియోజక వర్గంలోని ఆరు మండలాలు అన్ని విధాలుగా విద్య వైద్యం ఉపాధి తదితర రంగాలలో వెనుకబడి ఉందని తెలిపారు. అంతేకాకుండా ఇక్కడి ప్రాంత ప్రజలు సస్యశ్యామలంగా ఉండేందుకు వేదవతి రిజర్వాయర్, నగరడోనా రిజర్వాయర్ల ను నిర్మించి రైతులకు అండగా నిలవాలని అన్నారు. అలాగే పార్టీ పరంగా నియోజకవర్గంలో పలు గ్రామాలలో ఎన్నో సమస్యలు ఉన్నాయని వాటిని సైతం పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జిపి మహబూబ్ బాషా, బోయ వాల్మీకి మోహన్ తదితరులు పాల్గొన్నారు.




### ఏపీ మాల కార్పొరేషన్ చైర్మన్ ని కలసిన

# గోరంట్ల జనసేన నాయకులు

**గోరంట్ల ఫిబ్రవరి 19 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ మాల కార్పొరేషన్ చైర్మన్ పెద్దపూడి విజయ్ కుమార్ ని బుధవారం అనంతపురం లో ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో గోరంట్ల జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనతో పలు విషయాలుపై చర్చించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి సురేష్, సిద్దు,జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటేష్,నియోజకవర్గం నాయకుడు అనిల్ కుమార్, మండల నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# కళాతపస్వి కె విశ్వనాథ్ స్మారక కళా,సేవ పురస్కారాలు ప్రధానం

## ర్యాలిలో ఘనంగా విశ్వనాథ్ జయంతి వేడుకలు

**ఆత్రేయపురం ఫిబ్రవరి 19 సూర్య న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలోని అనూస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కె విశ్వనాథ్ అభిమాని మచ్చ కుమార్ రాజా సారథ్యంలో రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్ చేతులమీదుగా కె విశ్వనాథ్ స్మారక కళా సేవా పురస్కారాలను 11 మందికి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సిఐ విద్యాసాగర్ మాట్లాడుతూ సమాజాన్ని చైతన్యం చేసేలా విశ్వనాథ్ యొక్క చిత్రాలు చిత్రీకరించారని అన్నారు.మన సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ యువత మంచి మార్గంలో పయనించేలా చిత్రాలను ఆయన సమాజానికి అందించిన దర్శకుడు అని ఆయన పేరు మీదుగా కళా సేవా రంగాల్లో పురస్కారాలు అందజేయడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా కళా రంగంలో ఆల్ ఇండియా రేడియో కళాకారుడు శేఖర్, వర్ధమాన సింగర్ రాజేష్, అన్నమాచార్య కీర్తనల ప్రచారకుడు కరుటూరి వెంకట శ్రీనివాస్, నటుడు సుబ్బారావు, సీనియర్ పాత్రికేయుడు రాంబాబు, పంచాంగ సేకరణ కర్త రామం, సేవా రంగంలో మదర్ తెరిసా సేవా సమితి కిషోర్ , నేను సైతం అంబటి కిషోర్, అక్షయ సేవాసమితి, డొక్కా సీతమ్మ సేవాసమితి లు ఈ అవార్డులనుఅందుకున్నారు. కార్యక్రమంలో ఎస్ వి వి గురుస్వామి, లండన్ ఫిజియోథెరపిస్ట్ మోహిత్ కృష్ణ ప్రముఖ ఇంద్రజాలకుడు శ్యామ్ జాదూగర్, గుర్రాల నాగేశ్వరావు, అన్నపూర్ణ, సూర్య చంద్రావు, తేజశ్రీ లు పాల్గొన్నారు.




### ఛత్రపతి శివాజీ మహారాజ్ ను

# స్ఫూర్తిగా తీసుకోవాలి :సి ఐ అంకబాబు

**కాకినాడ బ్యూరో /సామర్లకోట ఫిబ్రవరి 19 సూర్య న్యూస్** ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా బుధవారం రోజున పెద్దాపురం పట్టణంలోని మరిడమ్మ దేవస్థానం వద్ద ఉన్న పార్క్ నందు వాకర్స్ సభ్యులు శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన సామర్లకోట సి. ఐ అంకబాబు శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సి.ఐ అంకబాబు మాట్లాడుతూ ఇప్పటి సమాజంలో శివాజీ మహారాజ్ ని స్ఫూర్తికి కేంద్రంగా తీసుకోవాలన్నారు. హిందూ ధర్మ పరిరక్షణకు శివాజీ మహారాజ్, దేశభక్తి, చేసిన సేవలు ఎనలేనివని తన రాజ్యంలోని ఆడవాళ్లు అందరినీ మరియు తన శత్రురాజ్య స్త్రీలను తన తోబుట్టువులుగా భావించి పసుపు, కుంకుమ, చీరలు ఇచ్చేవారని అలాంటి ధీరుడు భరతఖండంలో జన్మించడం మన అదృష్టంగా భావించాలని అన్నారు. విశ్రాంత ఉపాధ్యాయులు జోత్సుల కృష్ణ బాబు శివాజీ గొప్పదనం గురుంచి వివరించి ఆచరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకింగ్ చేసే సభ్యులు మరియు ఆంధ్ర ధార్మిక సామాజిక పరిషత్ రాష్ట్ర కార్యదర్శి రేపాకప్రసాద్, వీరబాబు, బాలకృష్ణ, సతీష్ అల్లుప్రసాద్,శ్రీరాం ప్రకాష్, గణేష్,బద్రరావు,రామారావు,పాలకుర్తి వెంకటేశ్వరరావు, సామర్లకోట పతంజలి యోగా సభ్యులు పాల్గొన్నారు.



# వికలాంగులకు ప్రభుత్వం

## పథకాలు అందించాలి... అడ్వకేట్ పులి దామోదర్

**డోన్ ఫిబ్రవరి 19 సూర్య న్యూస్** నియోజక వర్గ లో ని వికలాంగులకు ప్రభుత్వం పథకాలు అందించాలని లీగల్ సర్వీస్కమిటీ ప్యానల్ అడ్వకేట్ పులి దామోదర్ ప్యానల్ గవర్నమెంట్ మెడికల్ ఆఫీసర్ వాణిశ్రీ ప్యానెల్ పారా వాలంటరీ ఉమాదేవి విజయ్ కుమారి అంగన్వాడి వర్కర్ ఓబులమ్మ ఏఎన్ఎం అరుణ ఆశా వర్కర్ 'రాఘవేంద్ర గౌడ్ హెల్త్ ఎడ్యుకేటర్ అమర్ హెల్త్ అసిస్టెంట్ ల ఆధ్వర్యంలో ప్యాపిలి మండలంలో గ్రామాలలో ఉన్నటు వంటి వికలాంగులకు ప్రభుత్వం ద్వారా వారికి పథకాలు అందే విధంగా ప్యాపిలి పట్టణం నందు క్యాంపు నిర్వహించడం జరిగినది. వికలాంగులకు ప్రభుత్వం ద్వారా మంజూరు చేసే పెన్షన్ పెంచే విధంగా మరియు వారికి ట్రై సైకిల్స్ లేనివారికి ట్రై సైకిల్స్ ఇవ్వవలసిందిగా హాండ్ స్టిక్స్ లేనివారికి హ్యాండ్ సిక్స్ మంజూరు చేసే విధంగా వారి యొక్క ఫోటోలు తీసి ఆధార్ కార్డులతోచైర్ పర్సన్ మండల్ సర్వీస్ కమిటీ కం సీనియర్ సివిల్ జడ్జి కి పంపడం జరిగినది.





# శివాజీ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ

**జగ్గయ్యపేట ఫిబ్రవరి19 సూర్య న్యూస్** ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా పట్టణంలోని తొర్రగుంటపాలెం జంక్షన్ వద్ద శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట సందర్భంగా బుధవారం భూమి పూజ కార్యక్రమం వైభవంగా జరిగింది. హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో పట్టణంలో జరిగిన శోభాయాత్రలోను,భూమి పూజలోను పురప్రముఖులు,ఆధ్యాత్మిక వేత్తలు,అర్చక స్వాములు,రాజకీయప్రముఖులు పాల్గొన్నారు. పట్టణంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు అంబరాన్ని అంటాయి.పట్టణంలోని పాతపేట గడ్డ వద్ద నుండి శోభాయాత్ర నిర్వహించారు.ఈ శోభాయాత్రలో మహిళా భక్తులు కోలాటాలు వేస్తూ ముందుకు సాగారు. యువకులు చిన్నారులు మహిళలు వివిధ ఆధ్యాత్మిక వేషధారణ లతో, మరి కొందరు చత్తపతి శివాజీ మహారాజ్ వేషధారణలో భక్తులను విశేషంగా ఆకట్టుకున్నారు.





### సబ్ డివిజన్, ఎఫ్ లైన్ కి సంబంధించిన పిటిషన్లను

# త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టండి

## పైలెట్ ప్రాజెక్ట్ కింద రీ సర్వే జరుగుతున్న గ్రామాల్లో పెండింగ్ లో ఉన్న బ్లాక్ బౌండరీ లను పూర్తి చేయండి:సిసిఎల్ఎ జయలక్ష్మి

**కర్నూలు ఫిబ్రవరి 19 సూర్య న్యూస్** రీ సర్వే జరిగిన గ్రామాల్లో సబ్ డివిజన్, ఎఫ్ లైన్ కి సంబంధించిన పిటిషన్లను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సిసిఎల్ఎ జయలక్ష్మి అని జిల్లాల కలెక్టర్ లను ఆదేశించారు. బుధవారం విజయవాడ నుండి జిల్లా కలెక్టర్లతో సిసిఎల్ఎ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిసిఎల్ఎ మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్ట్ కింద రీ సర్వే జరుగుతున్న గ్రామాల్లో పెండింగ్ లో ఉన్న బ్లాక్ బౌండరీ లను త్వరితగతిన పూర్తి చేయాలని సిసిఎల్ఎ అని జిల్లాల కలెక్టర్ లను ఆదేశించారు. పైలెట్ ప్రాజెక్ట్ కింద జరుగుతున్న రీ సర్వే గ్రామాలను సందర్శించి రీ సర్వే సిబ్బందికి పలు సూచనలు ఇవ్వాలని సిసిఎల్ఎ అని జిల్లాల కలెక్టర్ లకు సూచించారు.. రెవెన్యూ సదస్సులలో, గ్రామ సభలో వచ్చిన అర్జీలకు ఎండార్స్మెంట్ లు నాణ్యతతో ఉండే విధంగా చూసుకోండి.. ఎఫ్ పి ఓ ఎల్ ఆర్ మ్యుటేషన్ ఫామ్ 8 జనరేషన్ కి సంబంధించిన పురోగతి అంతగా లేదని పురగతి తీసుకొని వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, సర్వే ఏడి మునికన్నన్ తదితరులు పాల్గొన్నారు.


### మాదిగలకు ప్రభుత్వం కేటాయించిన

# అసైన్మెంట్ భూములకు రక్షణ కల్పించండి

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టిఎం రమేష్ మాదిగ**


**కర్నూలు / క్రిష్ణగిరి ఫిబ్రవరి 19 సూర్య న్యూస్:** మాదిగలకు ప్రభుత్వం కేటాయించిన అసైన్మెంట్ భూములకు రక్షణ కల్పించాలని కర్నూలు జిల్లా క్రిష్ణగిరి మండలం తహసిల్దార్ చంద్రశేఖర్ ను బుధవారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టిఎం రమేష్ మాదిగ కలిసి డిమాండ్లతో కూడిన వినతి పత్రంను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లా పత్తికొండ తాలూకా క్రిష్ణగిరి మండలంలోని పలు గ్రామాలలో భూమిలేని,ఉపాధి లేని నిరుపేదలకు దళితులకు ప్రభుత్వం అసైన్మెంట్ కమిటీ ద్వారా డి పట్టాలు మంజూరు చేసి భూములు కేటాయించడం జరిగిందనీ,ఆ భూములను కుల బలం ధన బలం ఆర్థిక బలం రాజకీయ బలం ఉన్నవారు దళితులకు ప్రభుత్వాలు కేటాయించిన దాదాపు 13 వేల ఎకరాల భూములకు రెవెన్యూ అధికారులు రికార్డులు ట్యాంపరింగ్ చేసి భూ కబ్జా అక్రమాలకు వెబ్ ల్యాండ్ నందు అడంగల్ వన్ బి ఎక్కించి అక్రమాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాల్సిన రెవెన్యూ అధికారులు భూ కబ్జాదారులతో కుమ్మక్కై ఉద్దేశపూర్వకంగా దళితుల భూములకు వెబ్ ల్యాండ్ నందు అక్రమంగా అక్రమార్కులకు అడంగల్ వన్ బి ఎక్కించి బాధిత డిపట్టా దారులైన దళితులకు మోసం చేసి నేరపూరితమైన కుట్రకు పాల్పడ్డారని అన్నారు. రికార్డులు ట్యాంపరింగ్ చేసిన అధికారులపై విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకొని దళితులకు కేటాయించిన ప్రభుత్వ అసైన్మెంట్ భూములకు రక్షణ కల్పించి బాధితుల పేర్లను ఆన్లైన్లో అడంగల్ వన్ బి నమోదు చేసి అక్రమంగా నమోదు చేసుకున్న అక్రమార్కుల పేర్లను అడంగల్ వన్ బి నందు రద్దు చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ కార్యనిర్వాకుడు ప్రకాష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ఎస్ నాయకులు పుల్లయ్య మాదిగ, శివరాముడు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.



# పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓట్లు వేయండి

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సత్యానందరావు

**ఆత్రేయపురం/ కొత్తపేట ఫిబ్రవరి 19 సూర్య న్యూస్ :** తెలుగుదేశం,జనసేన,భాజపా ఎన్డీఏ కూటమి తరుపున నామినేషన్ వేసిన ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించాలని కొత్తపేటలో జరిగిన ఎన్నికల ప్రచారంలో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కోరారు. ఎమ్మెల్యే సత్యానందరావు,రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్,ఆయన సతీమణి సత్యవతి పాల్గొన్న ఈ ప్రచారం కొత్తపేట పాత రామాలయం వద్ద పట్టభద్రులను కలిసి రాజశేఖర్ ను మొదటి ప్రాధాన్యత ఓట్లు గెలిపించాలి అభ్యర్థించారు. అనంతరం ప్రభు త్వ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయులను కలిసి తమ ఓట్ల ను కూటమి అభ్యర్థి రాజశేఖర్ కు వేయాలని కోరారు. కొత్తపేట కోర్టులోని బార్ అసోసియేషన్ రూమ్ లో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే సత్యానందరావు ఎన్డీఏ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు తమ మద్దతు ఇవ్వాలని బార్ అసోసియేషన్ సభ్యులను కోరారు. అడ్వకేట్ లకు కర పత్రాలను అందజేసి తమ ఓటును పేరాబత్తులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, బూసి జయలక్ష్మి భాస్కరరావు, పాలూరి సత్యానందం,ముత్యాల బాబ్జి,బీర ఇస్సా క్, విల్లా మారుతీ, బయ్యే రాంబాబు, కముజు శ్రీను, వాసం శెట్టి సత్య నారాయణ,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దిశ వెబ్సైట్ కథనంనకు స్పంధన

**సాయి పూజిత చిట్ ఫండ్ అంటే అంతా ఘరనా మోసమే - బాధితురాలు మరియమ్మ**





**మహబూబాబాద్ ఫిబ్రవరి 19 సూర్య న్యూస్:** బయ్యారం సాయి పూజిత చిట్ ఫండ్ అంటూ జనాలను మోసం చేస్తూ ..పబ్బం గడుపుతున్నారని, మంగళవారం దిశ వెబ్సైట్ కథనంతో చిట్ ఫండ్ తోటసారిమోసపోయామని ,తక్షణమే సీజ్ చేయాలని, సాయి పూజిత చిట్ బాధితురాలు మరియమ్మ దిశ ప్రతినిధి కి తెలిపారు. బయ్యారం మండలాలు చెందిన మరియమ్మ మా మామ నా పేరు మీద చిట్టి డబ్బులు కట్టినా.. కట్టిన డబ్బులు తిరిగి ఇవ్వకుండా సంవత్సరాల పాటు తిరిగినా ఇవ్వక పోగా.. 2023 ఏప్రిల్ మాసంలో ఎస్ ఐ రమాదేవి బయ్యారం పోలీస్ స్టేషన్ పిర్యాదు చేయగా చిట్ యజమాని కట్టిన డబ్బులలో వాటిలోనే కొర్రీలు పెట్టి, నానా యాగి చేసి , పోలీస్ స్టేషన్లో చుట్టూ తిరగవలసి వచ్చిందని తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 2023 సం,,లో మా మామగారు 2 లక్షల రూపాయల చిట్టి వేస్తే దానిలో 60 వేల రూపాయలు కట్టి చిట్టి పాడిన డబ్బులు ఇవ్వకపోవడంతో బయ్యారం పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ డబ్బులు పంచాయతీ బయట చేసుకోవాలని లేని ఎడల చిట్ యజమాని రేపాల నరేష్ కేసు పెట్టడం జరుగుతుందని తెలుపడం తో , నరేష్ అసలు డబ్బులలో 40 వేల రూపాయలు మాత్రం ఇచ్చి చేతులు దులుపుకున్నాడని ఇతని వల్ల 20 వేల రూపాయలు నష్టపోయామని తెలిపారు. జిల్లాలో కానీ ,మండలంలో కానీ ,ప్రైవేట్ చిట్స్ లో డబ్బులు వేయకూడదని, వేస్తే నిలువనా ముంచేస్తారని తెలిపారు .దీనికి కూలి నాలి చేసుకుంటా ఉన్నవారే ,కాకుండా చదువుకున్న వారే ప్రభుత్వ ఉద్యోగులకు కూడా భలి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిపై పోలీస్ శాఖ దృష్టి పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు.

## హిందువులకు ఛత్రపతి శివాజీ

# స్ఫూర్తి కావాలి

**జయంతి వేడుకలో శ్రీ మఠం పీఠాధిపతులు**

**మంత్రాలయం ఫిబ్రవరి 19 సూర్య న్యూస్** ఛత్రపతి శివాజీ హిందువులకు స్ఫూర్తి కావాలని శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు పిలుపునిచ్చారు. బుధవారం



ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలో భాగంగా ఛత్రపతి శివాజీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో ఛత్రపతి శివాజీ చరిత్ర ఒక ప్రత్యేక అధ్యాయమని హిందు ధర్మ పరిరక్షణకు కృషి చేసిన మహా వీరుడని కొనియాడారు. ప్రజా రంజకంగా రాజ్యాన్ని



పరిపాలించి ఆధ్యాత్మికతను కలిగి రాఘవేంద్రస్వామి, ఆశిస్సులు పొందారని సాక్షాత్తు శ్రీ శక్తి మాత నుంచి ఖడ్గం పొందిన ధీరుడు అన్నారు. ఆయన యువతకు స్ఫూర్తి కావాలని కోరారు. మొదటి సారి యువత ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతిని చేయడం ఆనందంగా ఉందని శ్రీ మఠం నుండి సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం ప్రత్యేక వాహనంలో ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించి డిజె సౌండ్ తో బాణా సంచా పేల్చి సంబరాలతో శ్రీ రామ సర్కిల్, రాఘవేంద్ర సర్కిల్, ఆర్టీసీ బస్టాండ్ మీదుగా ఊరేగించి 101 కొబ్బరికాయాలు కొట్టారు. ఈ కార్యక్రమంలో జీనియస్ గ్లోబల్ స్కూల్, శ్రీ వైష్ణవి ఇంగ్లీషు మీడియం పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎస్ రాఘవేంద్ర , వడ్డే నారాయణ , ,వీరారెడ్డి ,మంగళి వెంకటేష్ , కురువ మల్లికార్జున పేగుల రాము హండే భీమేష్ పవన్ కుమార్, రమేష్ వడ్డే శ్రీ రామ్, వడ్డే గురుప్రసాద్, హండే నీలకంఠ, చాకలి సునీల్ ఫణింద్ర చాకలి చక్రవర్తి, ప్రాణేష్, పులకుక్క రాము, హరి గౌడ్ బంగి వీరేష్ దాసప్ప గారి సుధర్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్‌ను

# వ్యతిరేకించండి

**మంత్రాలయం ఫిబ్రవరి 19 సూర్య న్యూస్** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేకమైనదని ఈ బడ్జెట్ ను ప్రజలందరూ వ్యతిరేకించాలని సిపిఎం పార్టీ జిల్లా




కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.డి అంజిబాబు ప్రజలకు పిలుపు నిచ్చారు కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి ఒకటవ తేదీన ప్రవేశపెట్టిన బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా వామపక్షాలు నిర్వహిస్తున్న ఆందోళనలో భాగంగా మంత్రాలయం మండల రెవెన్యూ కార్యాలయం దగ్గర వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు సిపిఎం పార్టీ మండల నాయకులు జయరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అంజి బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేకమైనదని అన్నారు ఏమాత్రం కేటాయింపులు జరపలేదని విమర్శించారు నిధులు కేటాయించడంలో వివక్షత ప్రదర్శించిందని అన్నారు కోట్లాదిమంది జీవిస్తున్న ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం వివక్షత ప్రదర్శిందని అన్నారు సంవత్సరంలో 200 రోజులు పని దినాలు కల్పించాలని కనీస కూలి 600 రూపాయలు ఇవ్వాలని ఆందోళన చేస్తుంటే ఉపాధి కూలీల ఆందోళనను కేంద్ర ప్రభుత్వం పెడచెవున పెట్టిందని విమర్శించారు 12 లక్షల ఆదాయం కలిగిన మధ్యతరగతి ఉద్యోగులకు ఇచ్చిన రాయితీ మినహాయిస్తే బడా పెట్టుబడిదారులకు అనుకూలమైనదిగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కార్పొరేట్లపై పన్నులు విధించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు క్కార్పొరేట్ సంస్థలపై కార్పొరేట్ పన్ను విధించాలని డిమాండ్ చేశారు పార్లమెంటు సమావేశాల సందర్భంగా బడ్జెట్ను సవరించి వ్యవసాయ రంగానికి నిధులను కేటాయించాలని కోరారు యూరియాకు గతంలో ఇస్తున్న రాయితీని కోత విధించడం వల్ల యూరియా ధరలు పెరిగే ప్రమాదం ఉందని అన్నారు దీనివల్ల రైతులు మరింత నష్టపోతారని తెలియజేశారు అంగనవాడి కేంద్రాలకు నిధులు కేటాయింపులు జరగలేదని విమర్శించారు ఆహార సబ్సిడీలు కోతలు విధించారని తెలిపారు దీనివల్ల నిత్యవసర వస్తువుల ను పౌరసరఫరాల ద్వారా చేసే విషయం సందిగ్ధత ఏర్పడే ప్రమాదం ఉందని తెలిపారు పేదలకు న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నాయక్ సిపిఎం మండల నాయకులు ప్రాణేష్, అనిల్, అంజి, రాజు, వీరేష్, లక్ష్మన్న, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో అధికారులు ఏర్పాటు చేసిన...

# కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 19 సూర్య న్యూస్** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అధికారులు ఏర్పాటు చేసిన కమిటీ సమావేశంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పాల్గొన్నారు. జిల్లాలోనే అత్యధికంగా ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రి నుండి అనేక సేవలు అందించి అభివృద్ధి చేయడం జరిగిందని అఖిల ప్రియ గారు తెలిపారు అభివృద్ధికి సహకరిస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్న డాక్టర్స్ మరియు సిబ్బందికి ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ధన్యవాదాలు తెలిపారు ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రిని మరింత అభివృద్ధి చేసి శభాష్ అనిపించుకునేలా పనిచేస్తామని తెలియజేశారు ఆళ్లగడ్డలోని ప్రైవేట్ ఆస్పత్రి యాజమాన్యంలో కూడా వచ్చి ప్రభుత్వాసుపత్రిని ఇలా డెవలప్ చేస్తే మా పరిస్థితి ఏంటని మొరపెట్టుకున్న సందర్భాల్లో ఉన్నాయని ఆళ్లగడ్డ అఖిల ప్రియ ఎమ్మెల్యే తెలియజేశారు ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం 30 పడకల నుండి 50 పడకలకు ఎలా అయితే డెవలప్ చేశాను అలాగే ఇప్పుడు కూడా 50 పడకల నుండి వంద పడకలకు డెవలప్ చేసి మరింతగా వైద్య సేవలు అందిస్తామన్నారు ఇప్పటికే ఈ వంద పడకల ఆసుపత్రి కావాలని సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అలాగే రాబోయే అసెంబ్లీ సమావేశాలలో కూడా ఈ సమస్యను లేవనెత్తుతానని ఎమ్మెల్యే తెలియజేశారు. అలాగే




ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో స్టాఫ్ కొరత మరియు సరైన ఎక్విప్మెంట్ లేవని అఖిలప్రియ గారు తమ దృష్టికి వచ్చిందని త్వరలోనే సీఎం చంద్రబాబు గారితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు రాబోయే బడ్జెట్ సమావేశాలు అయిపోయిన అనంతరమే వంద పడకల ఆసుపత్రి అలాగే మిగిలిపోయిన పనులను కూడా మొదలుపెట్టడం జరుగుతుందని తెలిపారు రాబోవు వేసవికాలంలో ప్రజల ఆరోగ్య విషయాలపై ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలనేది ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని ఆరోగ్యశాఖ సిబ్బందిని ఎమ్మెల్యే అఖిల ప్రియ గారు ఆదేశించారు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ తరపు నుంచి హృదయ రక్షా అనే గొప్ప కార్యక్రమాన్ని ప్రవేశం పెట్టడం జరిగింది అలాగే 108 వాహనాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు ఈ హృదయ రక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు గుండె సంబంధిత ఆయాసం చెస్ట్ పెయిన్ మొదలగు వంటి సేవలను వైద్యులు అందిస్తారని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ గారు తెలిపారు 45 వేల రూపాయల విలువగల ఇంజక్షన్ ప్రభుత్వ తరపున ఉచితంగా అందించడం జరుగుతుంది కాబట్టి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ గారు తెలిపారు అలాగే ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు మెరుగైన సేవలు అందించి మంచి పేరు తెచ్చుకొని ప్రజల మన్ననలలో పొందినందుకు ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ గారు వైద్యులను అభినందించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ ప్రభుత్వ డాక్టర్ సుజాతమ్మ మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన

# నంద్యాల జిల్లా ఇన్చార్జి ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్

**భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదు**

**పటిష్ట భద్రత భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశం**

**శ్రీశైలం(దేవస్థానం),ఫిబ్రవరి 19 సూర్య న్యూస్ :** నంద్యాల జిల్లా శ్రీశైలంలో నేటి నుంచి 11 రోజులపాటు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్న సందర్భంగా ఏర్పాటుచేసిన భద్రతా





చర్యలను నంద్యాల ఇన్చార్జి ఎస్పి విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ బుధ`వారం పరిశీలించారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఇన్చార్జి ఎస్పీ శ్రీశైలం దేవస్థానం లోని క్యూలైన్ లు, గుడి పరిసరాలు, లడ్డు కౌంటర్ శివ స్వాముల క్యూ లైన్, స్నాన ఘట్టాలు, శ్రీకృష్ణదేవరాయల గోపుర పరిసర ప్రాంతాలు ,రథ మండపం, కమాండ్ కంట్రోల్ ,శ్రీశైల డ్యామ్ సమీపంలోని ఘాట్ రోడ్డు మొదలగు ప్రాంతాలలో పర్యటించి భద్రత ఏర్పాట్లను పరి శీలించారు. అనంతరం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్చార్జి ఎస్పీ మాట్లాడుతూ శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా సిబ్బందిని నియమించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శివరాత్రి రోజు 2వేల మంది సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తామన్నారు. అలాగే శివరాత్రి రోజున 2వేల మందితో బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని, భక్తులు పోలీసులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎస్పీ తో పాటు నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పి అడ్మిన్ ఎన్. యుగంధర్ బాబు, ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్, ఇన్స్పెక్టర్లు మోహన్ రెడ్డి, ప్రసాదరావు, చంద్రబాబు, సురేష్ కుమార్ రెడ్డి మరియు దేవస్థాన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మురళి పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత కంటి అద్దాలపంపిణీ



**యాడికి ఫిబ్రవరి 19 సూర్య న్యూస్** మండలంలోని గుత్తి రోడ్డులో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తాడిపత్రి డివిజన్ జిపియంవోవో మధుసూదనరాజు జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా సివిల్ సర్జన్ డాక్టర్ సైదన్న ఆదేశాల మేరకు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులలో 26 మంది విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు అందచేశారు.కార్యక్రమం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అవిసె నాగన్న , ఉపాధ్యాయులు బండి రామాంజనేయులు,అచ్యుత బాలయ్య శెట్టి,పశుపుల రవికుమార్ ,గుద్దేటి విశ్వ నాథ్ ,చంద్రశేఖర్, పోలా జ్యోతిలక్ష్మి,యం ఓబులమ్మ,తదితర ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది కార్యక్రమం లో పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు బకాయి బిల్లులు చెల్లించి

# పనిముట్లు ఇవ్వాలి

**జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్**

**సోమందేపల్లి ఫిబ్రవరి 19 సూర్య న్యూస్** మండలం లోని రంగేపల్లి గ్రామానికి చెందిన ఉపాధి కూలీలకు 9 వారాల నుండి బకాయి ఉన్న బిల్లులతో పాటు పనిముట్లు ఇవ్వాలని



వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు కొత్తపల్లి జెక్కిన బెస్త కిష్టప్ప అధ్యక్షతన ఎంపీడీవో కు కూలీలతో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న మాట్లాడుతూ నేటి ఉదయం కూలీల పని చేస్తున్న



ప్రదేశానికి వెళ్లే కూలీలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా కూలీలు చెప్పిన సమస్యలను రాతపూర్వకంగా ఎంపిడిఓ కు ఇవ్వడం జరిగింది. అందులో ప్రధానంగా కూలీలకు అధికారులు చూపించిన పని వల్ల పని ఎక్కువ కూలి తక్కువ అని వారానికి 600 రూపాయలు మించి కూలి రావడం లేదని , ఇది కూడా తొమ్మిది వారాల నుండి బకాయి ఉందని , ఏ వారానికి ఎంత బిల్లు వస్తుందో పే స్లిప్పులు ఇవ్వకపోవడం వల్ల కూలీలకు తెలియడం లేదని , పనిముట్లు పంపిణీ ఊసే లేదని , ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న కనీసం మజ్జిగ , నీళ్ల సౌకర్యం లేదని ,పనిముట్లు పదును పెట్టడానికి చార్జీ ఇవ్వలేదని , వేసవి అదనపు వేతనం లేక నష్టపోతున్నామని కూలీల సమస్యల రాతపూర్వకంగా ఎంపిడిఓ కు ఇవ్వడం జరిగింది.స్పందించిన ఎంపీడీవో మాట్లాడుతూ తక్షణం బకాయి ఉన్న అన్ని వారాల పేస్లిప్లో చెల్లించి బిల్లులు వారంలో ఇస్తామని హామీ ఇచ్చారు. మిగిలిన సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు హనుమయ్య , భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ కొండా వెంకటేశులు ,మండల నాయకులు నాగభూషణ , కల్లుగీత కార్మిక సంఘం రామకృష్ణ , ఉపాధి కూలీలు లక్ష్మమ్మ ,అంజినమ్మ , తిమ్మయ్య తదితరులతో కూలీలు పాల్గొన్నారు.


## కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్యులకు శాపం,


# బడా పారిశ్రామిక వేత్తలకు అనుకూలం.. సీపీఐ, సీపీఎం ఆరోపణ

**రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, విభజన హామీల అంశాలను కేంద్ర బడ్జెట్ లో పొందుపరచాలి**

**దేవనకొండలో జరిగిన నిరసన లో వామపక్షాల డిమాండ్**

**దేవనకొండ ఫిబ్రవరి 19సూర్య న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో సామాన్యులకు శాపంగా, బడా పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా ఉన్న బడ్జెట్ సవరించి ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, విభజన హామీలను పొందుపరచాలని వెనకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు ఇవ్వాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బి.వీరశేఖర్,సీపీఐ మండల కార్యదర్శి ఎమ్.నరస రావు లు డిమాండ్ చేశారు. బుధవారం దేవనకొండలో సిపిఐ,సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ నందు సిపిఎం మండల నాయకులు యూసుఫ్ అధ్యక్షతన నిరసన తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..పార్లమెంటులో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ 8 వ సారి 50 లక్షల 65,345 కోట్ల అంచనా వ్యయంతో ప్రవేశపెట్టిన బడ్జెట్లో రాష్ట్ర విభజన హామీలల్లో ఒక్కటంటే ఒక్కటి కూడా అమలు చేయలేకపోయారన్నారు.కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు, వెనకబడిన జిల్లాల అభివృద్ధికి ప్యాకేజీ పై కూడా బడ్జెట్లో ప్రస్తావన లేకపోవడం విచారకరమని వారు మండిపడ్డారు. కేంద్ర బడ్జెట్లో వేతన జీవులపై విధించే పన్ను విధానంలో స్లాబుల రూపంలో ఊరట కల్పించినప్పటికీ పరోక్ష పన్నుల ద్వారా దోపిడీకి ద్వారాలు తెరిచిందన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత బడ్జెట్ కేటాయింపులను ఆయా రాష్ట్రాల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ కేటాయింపులు చేయడం పరిపాటిగా మారిందన్నారు. కేంద్రంలో కూటమి




ప్రభుత్వ ఏర్పాటుకు వెన్నుదన్నుగా నిలిచిన టిడిపి ప్రజా ప్రతినిధులు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి వెనుకబడిన ప్రాంతాల ప్రయోజనాలు కాపాడాల్సిన బాధ్యతను విస్మరిస్తున్నారన్నారు. పేరుకే వికసిత భారత్ వికసిత ఆంధ్రప్రదేశ్ అని ఆచరణలో ఉన్నవాడికి లేని వాడికి అంతరాన్ని పెంచి పేదరికం ని పెంచి పోషించే బడ్జెట్ అని వారన్నారు. కార్పొరేట్ కంపెనీల వ్యాపారాన్ని మరింత సరళతరం చేసేందుకు మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా కేటాయింపులు జరుగుతున్నాయని దేశానికి తిండిబెట్టే రైతులను కాపాడేందుకు, వ్యవసాయాన్ని పరిరక్షించేందుకు బడ్జెట్ కేటాయింపులు పెరగడం లేదని, గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మరింత పటిష్టం చేసేందుకు కేటాయింపులు పెరగడం లేదని, విద్యా, వైద్యం దేశాభివృద్ధికి కీలకమైన విషయాన్ని పెడచెవిన పెడుతుందన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం బడ్జెట్ 100% కార్పొరేట్ రంగానికి ఉపయోగపడే బడ్జెట్ అని, రైతాంగానికి, కార్మిక వర్గానికి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ చిన్న భిన్నం చేస్తూ ఆర్థిక వ్యవస్థను నష్టపరిచే బడ్జెట్ లా ఉందని విమర్శించారు. ఈ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, విభజన హామీల అమలు, పోలవరం, రాష్ట్ర రాజధానికి ఎయిమ్స్ లాంటి విద్యాసంస్థలు, విశాఖ ఉక్కు, కడప ఉక్కు ఫ్యాక్టరీ, వెనకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీలు, నీటిపారుదల ప్రాజెక్టులకు నిధులు రాబట్టేందుకు తక్షణమే కూటమి ప్రభుత్వం జోక్యం చేసుకొని కేంద్రం పై ఒత్తిడి తీసుకుని రావాలని లేని పక్షంలో రాష్ట్రంలో వామపక్షాలతో పాటు కలిసి వచ్చే శక్తులను కూడగట్టుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం రూపొందిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం ప్రజాసంఘాల నాయకులు అశోక్, రవి,నాగేంద్ర,పాండు, కోదండ, మహాదేవ,మహేష్, శ్రీనివాసులు, గోపాల్, పెద్దయ్య, మహేంద్ర, రాము, అంజి తదితరులు పాల్గొన్నారు.

## నందవరం లో అంగన్వాడి కార్యకర్తలకు
# శిక్షణ కార్యక్రమం

**పిల్లల అభివృద్ధి బాల్య ఆరంభ దశపై ప్రాముఖ్యత**

**నందవరం ఫిబ్రవరి 19 సూర్య న్యూస్ :** జ్ఞానజ్యోతి కార్యక్రమంపై అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ లు సుధావతి ,గుణశేఖరమ్మ అన్నారు. బుధవారం నందవరం లో స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ నందు మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ఎంఈఓ సుదర్శన్ రెడ్డి . ఆధ్వర్యంలో నిర్వహించారు .రిసోర్స్ పర్సన్స్, ఉమేష్ ,ఉరుకుందు, నాగరాజులు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ. అంగన్వాడీ పిల్లల అభివృద్ధి, బాల్య ఆరంభ దశ ప్రాముఖ్యతను జాతీయ విద్యావిధానం తెలియజేస్తుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా వయసుకీ తగిన ఎర్లీ చెల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ (ఇసిసిఇ) ప్రీ స్కూల్ కృత్యాలు, అలాగే మహిళా, శిశు సంక్షేమ శాఖ అందించిన ప్రీ స్కూల్ కిట్లను ఉపయోగించడం, అంగన్వాడీ విద్యా ప్రణాళికను అమలు చేయడంలో సామర్థ్యాన్ని బలోపేతం చేస్తాయని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని అంగన్వాడీ కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ,కార్యకర్తలు,ఏ ఎన్ఎమ్ లు తదితరులు పాల్గొన్నారు.





# పెన్షన్ మరియు జిపీఫ్ సమావేశం

**దేవరపల్లి ఫిబ్రవరి19 సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ శాంతి ప్రియ రాజమండ్రిలో పెన్షన్ మరియు జిపిఎఫ్ అదాలత్ ఆర్ట్స్ కాలేజీ లో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి సూర్య ప్రకాశరావు పెన్షనర్లు ఎదుర్కొం టున్న ప్రధాన సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. గత పిఆర్సి పెన్షన్ కన్సాలిడేటెడ్ స్టేట్మెంట్ వెంటనే ఇప్పించాలని, పి పి ఓ ప్యూరిఫికేషన్ చేయకపోవడం వల్ల ఫ్యామిలీ పెన్షనర్లు నష్టపోతున్నారని వారు సరైన సమయానికి ఎడిషనల్ క్వాంటం ఆఫ్ ఇంక్రిమెంట్ పొందలేకపోతున్నారని కావున వెంటనే పిపిఓ ప్యూరిఫికేషన్ చేయాలని కోరారు. అడిషనల్ క్వాంటం ఆఫ్ ఇంక్రిమెంట్ ఫ్యామిలీ పెన్షనర్ కు అర్హత గల తేదీ నుండి మంజూరు చేసి బకాయిలు కూడా చెల్లించాలని కోరారు. డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్ ఎన్ మోహన్ రావు గారు స్పందిస్తూ ఈ ప్రధానమైన సమస్యలను సాధ్యమైనంత తొందరగా పరిష్కరిస్తామని సభాముఖంగా హామీ ఇచ్చారు. ఈ సమావేశానికి మన జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఉద్యోగులందరూ ప్రతి సంవత్సరం వారి సర్వీస్ రిజిస్టర్లు అప్డేట్ చేసుకోవాలన్నారు. ఈ సమావేశానికి డి టి ఓ సత్యనారాయణ నోడల్ ఆఫీసర్ గా వ్యవహరించారు. ఈ సమావేశానికి జిల్లాలోని అందరూ ఏటీవోలు ఎస్ టి ఓ లు డ్రాయింగ్ ఆఫీసర్లు పేన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పళ్ళ సత్యనారాయణమూర్తి కోశాధికారి దాసరి సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో నెలకొన్న సమస్యలను
# పరిష్కరించాలి

**సంయుక్త సమన్వయ సమావేశం నిర్వహించిన ఎంపీడీఓ**

**మణుగూరు ఫిబ్రవరి 19 సూర్య న్యూస్:** మండలంలో నెలకొన్న సమస్యలపై బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో ఎంపీడీఓ తేళ్ళూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సంయుక్త సమన్వయ సమావేశం నిర్వహించారు. ముందుగా విద్యుత్ సమస్యలపై చర్చించారు. గ్రామాల్లో డొమెస్టిక్ పవర్ సప్లై ఆంతర్యాల నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు. వ్యవసాయ అవసరాల కోసం డీబీ ఫెయిల్యూర్లు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సబ్‌స్టేషన్ వారీగా లాగ్‌బుక్స్ నిర్వహణ, లైన్‌మెన్‌ల సహకారంతో నిరంతర విద్యుత్ సరఫరా కోసం కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. పార్షియల్ సబ్ డివిజన్ మార్కింగ్ లాగిన్‌లో నమోదు పూర్తి చేయాలని మండల వ్యవసాయ అధికారి, తహసీల్దార్ నిర్ధారించారు. రైతు భరోసా డబ్బులు అందని రైతుల వివరాలను సేకరించి, పరిష్కారం చేయాలని, జిల్లా అధికారులకు కూడా తెలియ పరచాలన్నారు. వ్యవసాయ, తహసీల్దార్, నీటిపారుదల శాఖ అధికారులు కలిసి సమన్వయం చేయాలన్నారు. రైతులకు సాగునీరు నిరంతరంగా అందించేందుకు ఫీల్డ్ విజిట్లు నిర్వహించాలన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి సరఫరాలో అంతరాయాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నేటి నుండి ప్రతి గ్రామంలో నీటి ట్యాంకుల క్లీనింగ్ చేపట్టాలని తెలిపారు. హ్యాండ్‌పంపులు, మోటార్లపై మరమ్మతులు తక్షణమే చేయించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా అర్హులైన వారిని గుర్తించారని, ఎవరైనా మిస్ అయినట్టు అయితే వారు మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సోలార్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిసర ప్రాంతాల్లో (5 కిమీ వ్యాప్తిలో) కనీసం 4 ఎకరాల భూమిని గుర్తించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ, వ్యవసాయ, మంచినీటి సరఫరా, ఇరిగేషన్, పంచాయితీ, ఎన్పీడీసీఎల్ శాఖల అధికారులు, ఇతర సంబంధిత అధికారులు, ఫీల్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి

**చిత్రపటానికి ఘన నివాళులు**


**వేంపల్లె ఫిబ్రవరి 19సూర్య న్యూస్:** ఛత్రపతి శివాజీ మహారాజ్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలని జనసేన నేత డా.దాసరి రవిశంకర్ అన్నారు. బుధవారం శివాజీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 17 ఏళ్ల వయసులో శివాజీ మొదటి సారి యుద్ధం చేసి బీజాపూర్ సామ్రాజ్యానికీ చెందిన తోర్నా కోటను సొంత చేసుకున్నారన్నారు. దేశాన్ని ఎందరో రాజులు ఏలినప్పటికీ మంచి లక్షణాలు శివాజీని గొప్ప రాజుగా నిలిపాయన్నారు. మరాఠ సామ్రాజ్యం నెలకొల్పి, మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన ధీరుడన్నారు. అద్భుతమైన పరిపాలన ద్వారా అనతి కాలంలోనే ప్రజల మన్ననలు పొందారన్నారు. వీరత్వానికీ ప్రతీకగా కొలుచుకునే వీరుడు ఛత్రపతి అని కొనియాడారు. నాయకులు లక్ష్మణారెడ్డి, సాంబశివారెడ్డి, చెన్నక్రిష్ణారెడ్డి, రామాంజులు, బాబు తదితరులు పాల్గొన్నారు.



# బ్యాంకు మాజీ డైరెక్టర్ నరుకుల వీరభద్రం బిజెపిలో చేరిక

**గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలి...యు వెంకటేశ్వరరావు మండల అధ్యక్షుడు**

**ఆత్రేయపురం ఫిబ్రవరి 19 సూర్య న్యూస్ :** ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు యు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఉమాకమండలేశ్వర సహకార బ్యాంక్ మాజీ డైరెక్టర్, గ్రామ సీనియర్ రాజకీయ నాయకులు నరుకుల వీరభద్రం భారతీయ జనతా పార్టీలో చేరారు. ర్యాలీ గ్రామంలో బుధవారం నిర్వహించిన బిజెపి సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు, గుంటూరు జిల్లా ఇన్చార్జ్ తవనంపూడి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఆయన సమక్షంలో నరుకుల వీరభద్రం భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. అనంతరం రామకృష్ణారెడ్డి బిజెపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వీరభద్రం మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో అగ్రపదంలో నిరుపేందుకు చేస్తున్న కృషిపై విశ్వాసంతో, భారతీయ జనతా పార్టీ పట్ల మక్కువతో తనకు తానుగా ఈరోజు భారతీయ జనతా పార్టీలో చేరానని అన్నారు. అనంతరం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ భారత్ ను విశ్వ గురు స్థానంలో నిలబెట్టారని, శత్రుదేశాల దేశాల ప్రజలు సైతం మోడీ లాంటి నాయకుడు కావాలని కోరుకుంటున్నారని, ఇటీవల జరిగిన ఢిల్లీ ఎన్నికలలో సైతం ప్రజలు మోడీ పాలనపై మక్కువతో రాజధాని ఢిల్లీ పీఠం గెలిపించి ఇచ్చారని, దేశంలో అన్ని రంగాల్లో, అన్ని తరగతుల ప్రజలకు అద్భుతమైన పాలన అందిస్తున్న ఘనత మోడీదని అన్నారు. మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి బీజేపీని బలోపేతం చేయాలని, పార్టీని బలోపేతం చేసేందుకు నాయకులు కార్యకర్తలు బలంగా కృషి చేయాలని, బూత్ స్థాయి నుంచి మరింత మందిని పార్టీలోకి ఆహ్వానించాలని తెలిపారు. దశాబ్దాలుగా పేరుకున్న దేశ సమస్యలను, ప్రజలు కోరుకుంటున్న సంస్కరణలు మోడీ నెరవేర్చారని, మోడీ నాయకత్వంలో ప్రజలంతా కమల వికాసం కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తాడాల సుబ్రహ్మణ్యం (పండు), మండల మాజీ అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు, నీటి సంఘం డైరెక్టర్ వానపల్లి శేషగిరిరావు, సీనియర్ నాయకులు పిటకా సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షుడు మద్దూరి నిర్మల్ కుమార్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## స్నేహితురాలు కుటుంబానికి...
# విద్యార్థుల ఆర్థిక సాయం

**వేములపల్లి ఫిబ్రవరి 19 సూర్య న్యూస్** తనతో పాటు చదువుతున్న తోటి విద్యార్థి అకాల మరణం చెందడంతో ఆ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేసి విద్యార్థులు మానవత్వం చాటుకున్నారు. వేములపల్లి మండల కేంద్రానికి చెందిన గుండెబోయిన ఈశ్వరి గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. స్నేహితురాలు మృతితో కుటుంబం కుంగిపోకుండా తోడుగా మేమున్నామంటూ మిర్యాలగూడ పట్టణంలోని అభ్యాస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన విద్యార్థులు 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వం చాటుకున్నారు. చిన్నతనంలో విద్యార్థులు చేసిన సహకారానికి పాఠశాల చైర్మన్ వంగాల పుష్పలత నిరంజన్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.



## అంబరాన్నింటిన చత్రపతి శివాజీ
# జయంతి వేడుకలు

**జగ్గయ్యపేట ఫిబ్రవరి19 సూర్య న్యూస్ :** పట్టణంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు అంబరాన్ని అంటాయి. హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో జరిగిన చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలలో భాగంగా పట్టణంలోని పాతపేట గడ్డ వద్ద నుండి శోభాయాత్ర నిర్వహిం చారు. బైక్ ర్యాలీని శోభాయాత్రను గాయత్రి ఆశ్రమ వ్యవస్థాపకులు ఆధ్యాత్మికవేత్త బ్రహ్మశ్రీ చిట్టా లక్ష్మీనరసింహ శాస్త్రి జండా ఊపి ప్రారంభించారు. బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు వామన శర్మ, తిరుమలగిరి ఆలయ ప్రధాన అర్చకులు తిరునగరి రామకృష్ణమాచార్యులు, వేద పండితులు భరద్వాజ్ శర్మ , సాయి శర్మ, మహేష్ శర్మ, శ్రావణ్ శర్మ, పలు ఆలయాల అర్చకులు బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు ,వైష్ణవులు, శోభాయాత్రలో అగ్రభాగాన ఉండి ముందుకు నడిపించారు. ఈ వేడుకలలో శాసనసభ్యుడు తాతయ్య, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మాజీమంత్రి నెట్టెం రఘురాం, జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు సామినేని ఉదయభాను, తెలుగుదేశం పార్టీ యువ నేత శ్రీరాం ధనుంజయ చినబాబు శోభాయాత్ర, భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న కోర్ కమిటీ ప్రతినిధులు ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు ముఖ్యంగా హిందూ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పిన్నం వెంగళరావు, హిందూ చైతన్య వేదిక పట్టణ అధ్యక్షుడు సంక భాస్కర్ , చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ కోర్ కమిటీ చైర్మన్ పబ్బతి నరేంద్ర, కోర్ కమిటీ ప్రతినిధులు నోముల రఘు, తూములూరి అశోక్ , అల్లి రవిచంద్ ,ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కిసర రాంబాబు, మన్నే శ్రీనివాసరావు, అన్నెపాగ ప్రఫుల్లశ్రీకాంత్, పట్టణ ప్రముఖులు నగరికంటి నాగేశ్వరరావు, బీసీ నాయకులు కృష్ణ,జియాలజిస్ట్ ధరణికోట వెంకటరమణ, సమరసత సేవ సంస్థ ప్రతినిధులు, చత్రపతి శివాజీ మహారాజ్ యువసేన, చత్రపతి శివాజీ మహారాజ్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.



# శ్రీశైలంలో పనిచేయని మొబైల్ సిగ్నల్

**హెలో సిగ్నల్ లేదు, సిగ్నల్ లేదు**

**సిగ్నల్ సమస్యతో భక్తులకు, స్థానిక ప్రజలకు సమాచారలోపం...ఇబ్బందులు పడుతున్న భక్తులు**

**శ్రీశైలం(దేవస్థానం) ఫిబ్రవరి 19 సూర్య న్యూస్ :** శ్రీశైల మహాక్షేత్రంలో బుధవారం నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి సైతం భక్తులు తండోపతండాలుగా తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో గత 10 రోజులుగా శ్రీశైలం మండల పరిధిలో అన్ని మొబైల్ నెట్వర్క్లు పనిచేయడం లేదు. దీంతో మొబైల్ వినియోగదారులు అవస్థలు పడుతున్నారు. అసలే శ్రీశైల క్షేత్రానికి అనునిత్యం వేలాది మంది భక్తులు తరలివస్తారు. అందులో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు మరింత మంది తరలివస్తారని, మొబైల్ నెట్వర్క్ కు ఎటువంటి ఆటంకాలు లేకు డా పూర్తిస్థాయిలో వినియోగదారులకు సేవలందించాలని జిల్లా కలెక్టర్ టెలిఫోన్ ఎక్స్చేంజ్, ప్రైవేట్ మొబైల్ నెట్వర్క్ ఆపరేటర్లను ఆదేశించారు. అయినప్పటికీ అధికారులు స్పందించలేదు. దీంతో శ్రీశైలం మండలంలో నెట్వర్క్ సమస్యతో భక్తులు, స్థానికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఎయిర్టెల్, జియో తదితర ప్రైవేట్ నెట్వర్క్లు సైతం వినియోగదారులకు సేవలందించడం లేదు. సిగ్నల్ సమస్యతో భక్తులకు, స్థానిక ప్రజలకు సమాచారలోపం ఏర్పడుతుంది. ఎక్కడ చూసిన హలో సిగ్నల్ లేదు సిగ్నల్ లేదు అంటూ మొబైల్ నెట్వర్క్ సేవలపై భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పంధించి శ్రీశైలం మండల పరిధిలో మొబైల్ నెట్వర్క్ సమస్య లేకుండా తగుచర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు భక్తులు కొరుతున్నారు.







## టాలెంట్ టెస్ట్ లో స్టేట్ ర్యాంకులు సాధించిన
# రవీంద్ర పబ్లిక్ స్కూల్ విద్యార్థులు

**అశ్వాపురం ఫిబ్రవరి 19 సూర్య న్యూస్ :** శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో జనవరి 5న ఖమ్మంలో నిర్వహించిన తెలంగాణ బిగ్గెస్ట్ ఒలంపియాడ్ 2024– 25 టాలెంట్ టెస్ట్ లో స్టేట్ ఐదవ ర్యాంకు సాధించిన రవీంద్ర పబ్లిక్ స్కూల్ ఆరవ తరగతి చదువుతున్న టి సిరి చందన, జిల్లా రెండవ ర్యాంకులు 5వ తరగతి చదువుతున్న ఎం గౌతమ్, జిల్లా మూ డవ ర్యాంకులు మూడో తరగతి చదువుతున్న ఎస్ మోక్షిత్ సాధించినట్లు రవీంద్ర పబ్లిక్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు దొడ్డ రమేష్ తెలిపినారు. వరంగల్లోని కాకతీయ యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగిన ర్యాంకుల ప్రధాన సభలో వీరికి కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రతాప్ రెడ్డి, సిపిఐ ఎసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా మెమొంటో సర్టిఫికెట్ల అందుకున్నట్లుగా ప్రధానోపాధ్యాయులు దొడ్డ రమేష్ తెలియజేసినారు.





## వైయస్ జగన్మోహన్ రెడ్డి కి భద్రత కల్పించడంలో...
# కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదు

**వైఎస్ఆర్సిపి యూత్ వింగ్ గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షుడు అబ్దుల్ భాసిద్**

**గుంతకల్లు ఫిబ్రవరి 19 సూర్య న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో మిర్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులకు అండగా గుంటూరు మిర్చి యార్డ్ కు జగన్ అన్న పేరుతో ఛలో గుంటూరు కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హాజరై మిర్చి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం కనీస గిట్టుబాటు ధర కల్పించ కుండా రైతులకు అన్యాయం చేస్తుంది రాష్ట్ర ప్రభుత్వానికి జగన్మోహన్ రెడ్డి ప్రశ్నించారు రైతులకు అండగా నిలబడిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గుంటూరు మిర్చి యార్డ్ కు వస్తున్నారు. అని తెలిసిన %%o క్యాట్ గిరి భద్రతా వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి ఉన్న విషయం తెలిసిన కూటమి ప్రభుత్వం కనీసం పోలీసులతో భద్రత కల్పించలేక పోవటం చాలా సిగ్గు చేటు. గుంటూరు మిర్చి యార్డ్ కు వైఎస్.జగన్మోహన్ రెడ్డి వస్తున్నారని లక్షలాది మంది ప్రజలు గుంటూరు మిర్చి యార్డ్ కు వస్తే భద్రతా కల్పించల్సిన ముఖ్యమంత్రి చంద్రబాబు ,హెూంమంత్రి అనిత ప్రతిపక్షా నాయకుడు జగన్మోహన్ రెడ్డి పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం చాలా దారుణం. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి ఈ రోజు గుంటూరు మిర్చి యార్డ్ లో రక్షణ కవచంగా నిలబడి రక్షణ కల్పించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు లేకపోతే మా నాయకుడికి ఏదైనా జరగరనిది జరిగి ఉంటే దానికి ఎవరు భాద్యత తీసుకుంటారు. భద్రతా కల్పించడంలో మరీ ఇంత నిర్లక్ష్యమా నారా చంద్రబాబు నాయుడు ఒక్క మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే భద్రతా కల్పించలేని రాష్ట్ర ప్రభుత్వం ఇంక ప్రజలకు,మహిళలకు విద్యార్థిని,విద్యార్థులకు, యువతి,యువకులకు ఏవిధంగా రక్షణ కల్పిస్తుంది. ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి పోలిసు వ్యవస్థలో భద్రతా లోపం ఏర్పడింది. ప్రజలకు ప్రతిపక్షాల నాయకులకు భద్రతా కల్పించకుండ కేవలం కూటమి నాయకులకు భద్రతా కల్పించటం కోసం మాత్రమే పోలిసు వ్యవస్థ పనిచేస్తుంది అని చెప్పకనే అర్థం అవుతుంది. ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరిష్ కుమార్ గుప్త నిర్లక్ష్యం విడి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి భద్రతా కల్పించాలని కొనియాడారు.



EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన:ఎస్ఐ

**నందవరం ఫిబ్రవరి 19 సూర్య న్యూస్:** ఎస్ఐ శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు శివరాం, ఆధ్వర్యంలో బుదవారం సైబర్ నేరాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో భాగంగా ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల సైబర్ నేరాలు వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సంబంధించిన వీడియోలు మరియు సైబర్ క్రైమ్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లను ప్రదర్శించి, సదస్సుకు హాజరైన విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. గుడ్ టచ్,"బ్యాడ్ టచ్ , స్వీయ రక్షణ, బాల్య వివాహాలు, తెలియని వయసులో ప్రేమ, ఆకర్షణ, సోషల్ మీడియాలో పరిచయాలు, ఆన్లైన్ వేధింపులు, ప్రేమ పేరుతో వలవేసి చేసే ఆర్థిక, శారీరక, మానసికంగా ఇబ్బందులు, మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, మరియు చట్టాలపై కూడా విద్యార్థినులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు పట్లఅప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ నేరాల పై రిపోర్ట్ కొరకు సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 సంప్రదించాలన్నారు.



## రెండవ రోజు జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం






**సిబెళగల్ ఫిబ్రవరి 19 సూర్య న్యూస్** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగన్వాడి కార్యకర్తలకు జ్ఞాన జ్యోతి కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటిరోజు మండల విద్యాధికారిని జ్యోతి ప్రారంభించగా, రెండవ రోజు ఉపాధ్యాయులు మునిస్వామి, ఖద్గం రాజు ఆధ్వర్యంలో జ్ఞాన జ్యోతి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు మునిస్వామి మాట్లాడుతూ, అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞాన జ్యోతి కార్యక్రమం 120 రోజులపాటు కోర్స్ పై శిక్షణ కార్యక్రమం ఉంటుందని, మొదటి దశగా మూడు రోజుల శిక్షణ కార్యక్రమం చేపట్టామని, అందులో భాగంగానే రెండవ రోజు కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణలో విద్యార్థులకు విద్యను అందించేలా సర్టిఫికెట్ కోర్సు నిర్వహిస్తున్నట్లు, పిల్లలకు ఆటపాటలతో విద్యాబోధన, పౌష్టికాహారం, పాఠశాల వాతావరణాన్ని అలవాటు చేయాలనే విషయాలపై అవగాహన కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమం ఈనెల 18.02.2025 నుండి 20.02.2025 వరకు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు సుజాత,మల్లేశ్వరి, వివిధ గ్రామాల నుండి వచ్చిన అంగన్వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు మునిస్వామి ఖద్గం రాజు తదితరులు పాల్గొన్నారు.

### ముక్కంటి సేవలో కేంద్రమంత్రి
## పెమ్మసాని చంద్రశేఖర్

**శ్రీకాళహస్తి ఫిబ్రవరి 19సూర్య న్యూస్** జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని బుధవారం కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, ఆలయ కార్యనిర్వహణ అధికారి టి.బాపిరెడ్డి ఈయనకు దక్షిణ గోపురం వద్ద సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం పెమ్మసాని చంద్రశేఖర్ దంపతులకు స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి తన సతీమణి బొజ్జల రిషితారెడ్డితో కలసి కలంకారీ వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.



### అన్నపరెడ్డిగూడెంలో శివాజీ మహారాజ్
## జయంతి వేడుకలు



**వేములపల్లి ఫిబ్రవరి19 సూర్య న్యూస్** వేములపల్లి మండలం అన్నపరెడ్డి గూడెం గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ధర్మ స్థాపన కోసం సామ్రాజ్యం స్థాపించిన యోధుడు శౌర్యానికి, ధైర్యానికి ప్రతీక హిందూ హృదయ సామ్రాట్ శివాజీ మహారాజ్ అని కొనియాడారు. మారాటాల సామ్రాజ్యం కోసం స్వరాజ్యం కోసం పోరాడి ప్రాణాలు అర్పించిన గొప్ప యోధుడని,ధర్మస్థాపనకై అతను చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శమని అన్నారు.

## ఏ.టీ.ఎల్ ల్యాబ్ నీ సందర్శించిన స్టేట్ కో ఆర్డినేటర్ వెంకటేష్

ల్యాబ్ ను సందర్శించిన స్టేట్ కోఆర్డినేటర్ బృందం

**రుద్రవరం ఫిబ్రవరి 19 సూర్య న్యూస్** రుద్రవరం ఆదర్శ పాఠశాల అటల్ టీకరింగ్ ల్యాబ్ ని ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు ఆధ్వర్యంలోస్టేట్ కమిటీ కో ఆర్డినేటర్ వెంకటేష్ ,జిల్లా సైన్స్ కొ ఆర్డినేటర్ సుందరయ్య , ఏ. టీ.ఎల్ హబ్ స్కూల్ ఇన్చార్జి నరసింహ సందర్శించారు. ఈ సందర్భంగా స్టేట్ కొ ఆర్డినేటర్ వెంకటేష్ మాట్లాడుతూ 21వ శతాబ్దానికి విద్యార్థుల అభ్యాస ప్రక్రియలలో సమూలమైన మరియు విధ్వంసక మార్పు అవసరం. ప్రతిరోజూ పరిశ్రమల కొత్త సాంకేతిక జోక్యాలు భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న తయారీదారులను సృష్టించడానికి విద్యా వ్యవస్థను సవాలు చేస్తున్నాయి. అటల్ టింకరింగ్ ల్యాబ్ ( ఏటిఎల్, )కార్యక్రమం భారతదేశ విద్యా పర్యావరణ వ్యవస్థను విప్లవాత్మకంగా మారుస్తున్న జాతీయ ఉద్యమంగా మారింది. ఎందుకంటే దాని లక్ష్యాలు మరియు దార్శనికత జాతీయ విద్యా విధానం 2020 ఎన్ ఈ పి, తో అందంగా ముడిపడి ఉన్నాయి. ఈ విట్ ద్వారా ఇంటరాక్టివ్ లెర్నింగ్ కోసం కృషి చేసే ఈ సందర్శన అని అన్నారు. సైన్స్ కొ ఆర్డినేటర్ సుందరయ్య మాట్లాడుతూ విద్యార్థులు అందరూ తప్పకుండా కొత్త ఆవిష్కరణలు చేసి పరిష్కారాలను సృష్టించగల సౌకర్యవంతమైన కార్యస్థలాలను పెంపొందించడంలో (ఏటీఎల్)యొక్క సద్గుణాలను నొక్కి చెప్పారు. (ఏటీఎల్) మన సమాజంపై దాని సానుకూల ప్రభావాన్ని అంచనా వేయడానికి నిదర్శనంగా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రాజెక్ట్ లు చేసి మన స్కూల్ విజయాన్ని అందుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహ ఏ. టీ. ఎల్ ల్యాబ్ ఇన్చార్జి ఎస్తేర్ జాయిసీ వైస్ ప్రిన్సిపాల్ సురేష్ కుమార్ , సీనియర్ కిరణ్ కుమార్ ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# మైనారిటీల సంక్షేమం-చంద్రబాబుతోనే సాధ్యం

### ఇమామ్లకు, మౌజన్లకు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న చంద్రబాబు

### ఇమామ్లకు, మౌజన్లకు వేతనాల కోసం నిధులను విడుదల చేసిన సిఎం చంద్రబాబు నాయుడు...ధన్యవాదాలు తెలిపిన మండల మైనారిటీ నాయకులు

**హొళగుంద ఫిబ్రవరి 19 సూర్య న్యూస్:** ఇమామ్లకు, మౌజన్లకు వేతనాల కోసం నిధులు విడుదల చేసి మైనారిటీలకు ఇచ్చిన హామీను సిఎం చంద్రబాబు నాయుడు నిలబెట్టుకున్నారని, మైనారిటీల సంక్షేమంలో భాగంగా ఇమామ్లకు,మౌజన్లకు వేతనల కొరకు నిధులు విడుదల చేయటం రాష్ట్రంలోని మైనారిటీలు గర్వించదగ్గ విషయమని మండల మైనారిటీ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మండల మైనారిటీ నాయకులు అబ్దుల్ సుభాన్,వాహిద్, సిబిఎన్ ఆర్మీ యువ నాయకుడు మోయిన్,జాకీర్,ముల్లా వలి, డాక్టర్ ఖాసిం, శాలి అమాన్ మాట్లాడుతూ చంద్రబాబు మైనార్టీల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ ముందుంటారని, ఇందులో భాగంగా ఇమామ్లకు, మౌజనులకు గౌరవ వేతనాల కొరకు నిధులు విడుదల చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. చంద్రబాబు నాయుడు ఎన్నికల సందర్భంగా మైనారిటీలకు ఇచ్చిన హామీ ప్రకారం ఇమామ్లకు మౌజనులకు గౌరవ



వేతనం కోసం రూ.45 కోట్లను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేయటం కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తుంది అనడానికి నిదర్శనమని అన్నారు. కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని ఎన్నో వేల మసీదులలో పనిచేస్తున్న ఇమామ్లకు మౌజనులకు గౌరవ వేతనం అందనుందని, ఇందుకు రాష్ట్రంలోని ముస్లిం మైనారిటీలంతా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా రంజాన్ మాసం ప్రారంభం కానుండడంతో రాష్ట్రంలో పనిచేస్తున్న ముస్లిం ప్రభుత్వ ఉద్యోగులకు ఒక గంట ముందే కార్యాలయాల నుండి వెళ్లడానికి అనుమతి ఇవ్వడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మైనారిటీ శాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్ కు, శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్ కు, ముస్తాక్ అహ్మద్ కు, ఆలూరు ఇన్చార్జి వీరభద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా మైనారిటీ నాయకులు శాలి మహబూబ్ బాషా, ఇలియాస్, అబ్దుల్ రహిమాన్,హేసన్, అమన్, సలీం, దూదేకుల సంఘం నాయకులు హుస్సేన్ పీరా, బడే సాబ్, మౌలాలి, హసేన్ సాబ్, దాదావలి, సాయిబేష్ తదితరులు పాల్గొన్నారు.

### సామూహిక వివాహ వేడుకలలో పాల్గొన్న
## ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం


**గుంతకల్లు ఫిబ్రవరి 19 సూర్య న్యూస్ :** గుంతకల్లు మండలం ఎన్.వెంకటాంపల్లి గ్రామం శ్రీశ్రీ పెద్ద కదిరిప్ప స్వామి కొండ మీద పెరవలి పారా చిట్టెన్న ఆధ్వర్యంలో 52 సామూహిక వివాహాలు జరిపించడం జరిగింది. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిదులుగా గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరులు గుమ్మనూరు నారాయణ స్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు హాజరవడం జరిగింది. ఈసందర్భంగా గుమ్మనూరు జయరాం నూతన వదువరులకు వస్త్రాలను అందించి మంగళసూత్రలని వరుడికి అందించారు. అనంతరం నూతన వదువరులను నిండునూరేళ్ళు పిల్లా పాపలతో సంతోషంగా జీవించాలని ఆశీర్వదించారు. పారా చిట్టెన్న గురించి మాట్లాడుతూ ఎంతోమంది నిరుపేదలు కనీసం పెళ్లి చేసుకోలేని స్థితిలో వున్నవారికి పారా చిట్టెన్న ఒక మేనమామ లా ఇంటిపెద్దలా ఉండి ఎన్నో సంవత్సరాల నుండి పెళ్లిళ్లు జరిపిస్తున్నారని నిజంగా వారికి శత కోటి వందనాలు అని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గుంతకల్లు నియోజకవర్గం ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






## బాలుర హాస్టల్ ను సందర్శించిన ఏ ఐ ఎస్ ఫ్ నాయకులు

**హిందూపురం ఫిబ్రవరి 19సూర్య న్యూస్ :** ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో లేపాక్షి మండలంలో ఉన్న ప్రభుత్వ బాలుర బీసీ వసతి గృహాన్ని బుధవారం ఏ ఐ ఎస్ ఫ్నాయకులు సందర్శించడం జరిగింది. హాస్టల్ విద్యార్థులతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్న నాయకులు. ఎస్ఎఫ్ఐ నాయకులు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యతమైన భోజనాన్ని అందించాలని విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చూడాలని పెండింగ్ లేకుండా మెస్ కాస్మోటిక్స్ చార్జీలను విడుదల చేయాలని కోరారు హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయకపోతే రాబోవు రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తాము తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి ఎస్ఎఫ్ఐ లేపాక్షి మండల కార్యదర్శి నందీష్ ఎస్ఎఫ్ఐ నాయకులు అశ్వత నారాయణ,తదితరులు పాల్గొన్నారు.



### నిరుపేద కుటుంబానికి అండగా
## నిలిచిన ఎమ్మెల్యే కాకర్ల


**ఉదయగిరి ఫిబ్రవరి 19 సూర్య న్యూస్** మండల పరిధిలో ని కొత్తపేట గ్రామానికి చెందిన నిరుపేద మహిళ మెట్టెం భాగ్యమ్మ కుటుంబంలో ముగ్గురు పిల్లలు పూర్తి అంగవైకల్యంతో సతమతమవుతున్న విషయం ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ కి తెలియగా, వెంటనే ఆ కుటుంబమును పరామర్శించి, ధైర్యం చెప్పి మీకు నేనున్నానని తెలియజేస్తూ, ఆ కుటుంబంలో గల మరో కుమారుడుకు యుద్ధ ప్రాతిపదికన దుత్తలూరు మండల పరిషత్ కార్యాలయంలో తాత్కాలిక ఉద్యోగమును కల్పించి, వారి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులందరూ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ తమ కృతజ్ఞతలు చాటుకున్నారు.



### మధ్య తరగతి ప్రజలకు అండగా
## ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

#### ఎమ్.ఎస్.ఎమ్.ఈ లోన్స్ పై అవగాహన సదస్సు ఏర్పాటు

**విజయవాడ ఫిబ్రవరి 19 సూర్య న్యూస్** ప్రతి కుటుంబంలో ఒకరు ఎంటర్ ప్రెన్యూర్ వుండాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయాన్ని ఎన్టీఆర్ జిల్లాలో ముందుకి తీసుకువెళ్లేందుకు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తీవ్రంగా కృషి చేస్తున్నారు. ప్రైమ్ మినిస్టర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ (పి ఎం ఈ జి పి ) కింద ఎమ్.ఎస్.ఎమ్.ఈ ద్వారా లోన్స్ తీసుకుని మధ్య తరగతి ప్రజలు పారిశ్రామికవేత్తలు గా ఏ విధంగా మారవచ్చు అనే అంశం పై ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఆదేశాల మేరకు బుధవారం తూర్పు నియోజకవర్గం 7వ డివిజన్ మొఘల్ రాజపురం లోని శివాలయం వద్దగల టిడిపి కార్యాలయంలో ప్రజలకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో నాయకులు మాట్లాడుతూ మధ్య తరగతి ప్రజలందరూ ఆర్థిక స్వాలంబన సాధించేందుకు ఎంపి కేశినేని శివనాథ్ కృషి చేస్తున్నారని తెలిపారు. ఎమ్.ఎస్.ఎమ్.ఈ లోన్స్ ఏ విధంగా తీసుకోవాలి..ఏ యూనిట్స్ ఏర్పాటు చేసుకుంటే ఎలాంటి ఉపయోగం వుంటుందో వివరించారు. అలాగే ఈ లోన్స్ కోసం దరఖాస్తు చేసుకునే దగ్గర నుంచి బ్యాంక్ నుంచి లోన్స్ అందుకునే వరకు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించేందుకు ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని పారిశ్రామికవేత్తలుగా మారాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 7వ డివిజన్ పార్టీ అధ్యక్షుడు పటమట సతీష్ చంద్ర, డివిజన్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొండపల్లి లక్ష్మణరావు, ఎమ్.ఎస్.ఎమ్.ఈ లోన్స్ ప్రొగ్రామ్ కో–ఆర్డినేటర్ డాక్టర్ సంకే విశ్వనాథం, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సొంగా సంజయ్ వర్మ, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి దోమకొండ రవికుమార్, టిడిపి రాష్ట్ర నాయకులు మాదిగాని గురునాథం, మాజీ కార్పొరేటర్ కాకు మల్లికార్జునయాదవ్, డివిజన్ ఉపాధ్యక్షుడు పెనుకొండ శ్రీనివాస్, టిడిపి నాయకులు కిల్లీ తవిటయ్య లతో పాటు బూత్ కన్వీనర్లు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.



### విద్యార్థిని విద్యార్థులతో వెట్టి చాకిరి చేయిస్తున్నటువంటి హెచ్ఎంను
## విధుల నుంచి తొలగించాలి: ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్

**మంత్రాలయం ఫిబ్రవరి 19 సూర్య న్యూస్ :** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక మంత్రాలయం నందు విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి థామస్ ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రాజు మాట్లాడుతూ స్థానిక ఉన్నత ప్రభుత్వ పాఠశాల యందు ప్రధాన ఉపాధ్యాయుల గా పని చేస్తున్నటువంటి హంపయ్య విద్యార్థిని విద్యార్థులతో వెట్టి చాకిరి చేపిస్తూ ప్రభుత్వం నియమించిన స్వీపర్లను పాఠశాల యందు కూర్చోబెట్టి విద్యార్థులతో చెట్లకు నీరు పోయించడం చెత్త ఊడవడం సిబ్బందికి టీలు టిఫిన్లు తీసుకురావడం మైదానాన్ని శుభ్రపరచడం వంటి కార్యక్రమాలు చేపిస్తూ విద్యార్థులను తీవ్ర మనస్థాపానికి గురి చేస్తున్నారు ఈ విషయంపై తల్లిదండ్రులు మా పిల్లలను బడికి పంపిస్తే వాళ్లతో వెట్టి చాకిరీ చేయించడం చాలా బాధని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి హెచ్ఎం ను వెంటనే విధుల నుంచి తొలగించి విద్యార్థులతో కాకుండా ప్రభుత్వం నియమించిన స్వీపర్లతో పనులు చేయించాలని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ మరియు ఏఐవైఎఫ్ రోడ్ ఎక్కి ధర్నాలు నిర్వహిస్తామనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు దివాకర్ అరుణాచల్ వీరేష్ ఏఐవైఎఫ్ మండల ఉపాధ్యక్షులు యం. విజయ్ కుమార్ వినోద్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.




# చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం

**నందవరం ఫిబ్రవరి 19 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక శ్రీ వీర మణికంఠ అయ్యప్ప స్వామి దేవాలయం నందు బుధవారం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఉదయం నుండి శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి విగ్రహానికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి అనంతరం చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి శివాజీ మహారాజ్ హిందూ సనాతన ధర్మ సిద్ధాంత పరిరక్షణ కోసం చేసిన సేవలను స్మరించుకొని ఆయన్ని కొనియాడారు. అనంతరం గ్రామ లోని శివ మాలధారణ చేసిన మల్లికార్జున స్వామి భక్తులు, గ్రామ ప్రజలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యనిర్వాహకులు భూపాల్ గౌడ్ గురు స్వామి, భీమశేఖర్ ,అయ్యప్ప స్వామి భక్త బృందం సభ్యులు మాట్లాడుతూ. ఈరోజు చత్రపతి శివాజీ మహారాజ్





జయంతిని పురస్కరించుకొని గ్రామంలోని శివమాల ధారణ భక్తులకు, గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందదాయకంగా ఉందన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ హిందూ సామ్రాజ్య విస్తరణ కోసం తన జీవితాంతం శ్రమించాడని మొగలాయిలు, నిజామునకు వ్యతిరేకంగా పోరాడి హిందూ సనాతన ధర్మ ఖ్యాతిని దశదిశలా వ్యాప్తింపజేశాడని ఆయనని కొనియాడుతూ స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో నందవరం అయ్యప్ప స్వామి భక్త బృందం పాల్గొన్నారు.

సూర్య



### ఏపీలో శాంతి భద్రతలు దిగజారిపోయాయని

# అనడం సరికాదు

**పోలీసులు ఎక్కడ ఉన్నా వారి బట్టలు ఊడదీస్తానని చేసిన వ్యాఖ్యలు**

**జగన్ నైజాన్ని మరోసారి బయటపెట్టాయి**

**జగన్ పోలీసు అధికారులపై చేసిన వ్యాఖ్యలపై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన రెడ్డి అప్పలనాయుడు**

**పోలీసుల మనోభావాలు, ఆత్మస్థైర్యం దెబ్బతినేలా వ్యాఖ్యలు చేశారని మండిపాటు**


**ఏలూరు బ్యూరో ఫిబ్రవరి 19 సూర్య న్యూస్** పోలీసులు ఎప్పుడూ నాలుగు సింహాలకే సెల్యూట్ చేస్తారే తప్ప చట్టాలని గౌరవించని వారికి సెల్యూట్ చేయరని ఏపీఎస్ ఆర్టీసీ



జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు వ్యాఖ్యానించారు. విజ యవాడ లో జగన్ పోలీసు అధికారులపై చేసిన వ్యాఖ్యలపై రెడ్డి అప్పల నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల మనోభా వాలు ఆత్మస్థైర్యం దిబ్బతినేలా జగన్ వ్యాఖ్యలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో రెడ్డి అప్పల నాయుడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏపీలో శాంతి భద్రతలు దిగజారిపోయాయని జగన్ రెడ్డి అనడం సరికాదన్నారు.. ఏపీ పోలీసులను కించపరిచేలా జగన్ మాట్లాడదాం దుర్మార్గమన్నారు. పోలీసు అధికారులు రిటైర్ అయిన తర్వాత కూడా వారిని తీసుకొచ్చి బట్టలూడదీసి నిలబెడతారనడం సమంజసమా అని ప్రశ్నించారు. ఇప్పుడు విధులు నిర్వహిస్తున్న పోలీసులు గత 8 నెలల క్రితం వైసీపీ ప్రభుత్వంలో పనిచేసినవారే ఈ విషయాన్ని జగన్ రెడ్డి మరిచిపోయినట్లున్నారు.జగన్ వ్యాఖ్యలు అత్యంత బాధాకరమని అన్నారు.జగన్ తన రాజకీయ లబ్ధి కోసం పోలీసులను కించపరుస్తూ మాట్లాడటం దురదృష్టకర మన్నారు. బెదిరింపు వ్యాఖ్యలు చూస్తుంటే ప్రజాస్వామ్యం, చట్టాలపై జగన్ కు గౌరవం లేదని తెలుస్తోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో లా అండ్ ఆర్డర్ సక్రమంగా లేదని, అదే పోలీసులను వాడుకొని అక్రమ కేసులు పెట్టించావని గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ కంట్రోల్ లో ఉందన్నారు. ఇప్పుడు ఈ కూటమి ప్రభుత్వం లో లా అండ్ ఆర్డర్ చెడగొట్టడమే లక్ష్యంతో జగన్ కుట్ర చేస్తున్నారు. ఇప్పటికైనా ఇలాంటి బెదిరింపు వ్యాఖ్యలను మానుకోవాలని వైసీపీ అధిష్టానానికి , జగన్ కు సూచించారు.విజయవాడలో భీభత్సం సృష్టించాలని జగన్ ఆలోచన చేశారు.వల్లభనేని వంశీ రౌడీయిజం, బూతులు గురించి జగన్ కు తెలియదా?వంశీ, కొడాలి నాని, అవినాష్ ల దాడులు బూతులను జగన్ ఎందుకు సమర్థించాడు? జగన్ ఇకపై నీ ఆటలు రాఘవని సవాల్ విసిరారు. ప్రజలే నీ సంగతి తేలుస్తారు. అధికార మదంతో వాగిన వారంతా జైలుకు వెళ్ళక తప్పదన్నారు. ఈసారి పులివెందులలో నీ ఓటమి ఖాయం. ఇప్పుడైనా ప్రజలకు మంచి చేసేలా వారికి మేలు జరిగేలా పని చేయాలని ఆయన సూచించారు.

## పెళ్లి రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే విరుపాక్షి

**హొళగుంద ఫిబ్రవరి 19 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక డిష్ మంజు కుమార్తె వివాహ రిసెప్షన్లో బుధవారం ఆలూరు తాలూకా ఎమ్మెల్యే వి విరుపాక్షి పాల్గొని



సందడి చేశారు. ఈ సందర్భంగా వివాహ వేడుకల్లో వధూవరులను ఆశీర్వదించి వారి వివాహ దాంపత్య జీవితం సుఖ సంతోషాలతో తులతూగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల కన్వీనర్ షఫీ ఉల్లా, కోకన్వీనర్ ముదటమాగి లక్ష్మప్ప, జడ్పిటిసి బావ శేషప్ప వైస్ ఎంపీపీ భర్త సింధువాళ్ళం హనుమప్ప, సర్పంచ్ తనయుడు చలువాది పంపాపతి, ఎంపీటీసీలు పార్టీ అనుబంధ విభాగాల సభ్యులు వైకాపా నాయకులు కార్యకర్తలు బివిఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### విజయవాడ పడమట తహసిల్దార్ కి ఎమ్మార్పీఎస్ నాయకులు

## రాంబాబు ఆధ్వర్యంలో వినత పత్రం అందజేత

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 19 సూర్య న్యూస్ :** మైలవరం మండలం లో మొరుసుమల్లి గ్రామంపంచాయతీ పరిధిలో ములకలపెంట గ్రామం లో ఈనెల 8వ తేదీన జరిగిన



హత్య కేసు లో ఎటువంటి సంబంధం లేని వడ్లపూడి సంసోన్ మాదిగ ను మైలవరం పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి అక్కడ కొట్టడమే కాకుండా హత్య జరిగిన తోటలోకి తీసుకొచ్చి బట్టలు ఊడదీసి కాళ్లు చేతులు వెనక్కు విరిసి కట్టి చెట్టుకి తలకిందులుగా వేలాడదీసి తీవ్రంగా కొట్టి నడవలేని స్థితిలో సంసోన్ పై అక్రమ కేసు బనాయించి థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులు పై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బుధవారం, విజయవాడ పడమట తహసీల్దార్ కార్యాలయం ముందు %వీాూ% తూర్పు నియోజకవర్గ ఇన్చార్జ్ మామిడి రాంబాబు మాదిగ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం తెలియజేసి అనంతరం తహసీల్దార్ కి వినత పత్రం ఇవ్వటం అందజేశారు తహశీల్దార్ కి ఇచ్చినటువంటి

**వినతి పత్రంలో ప్రధానమైన డిమాండ్స్ :** 1) వడ్లపూడి సంసోన్ ని కొట్టిన పోలీసుల ను కొట్టమని ఆదేశాలు ఇచ్చిన ఉన్నత అధికారులు ను వెంటనే సస్పెండ్ చేయాలి. 2) వడ్లపూడి సంసోన్ ను కొట్టిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేస్ నమోద్ చేయాలి. 3) తీవ్రంగా కొట్టి నడవలేని స్థితిలో ఉన్న సంసోన్ ను వారికుటుంబాన్ని ప్రభుత్వం మే ఆదుకోవాలి అని కోరడమైనది.ఈ కార్యక్రమంలో నాగళ్ళ ప్రదీప్ మాదిగ, కొమ్ము సత్తిబాబు మాదిగ, కొండేటి ఇజ్రాయిల్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

### ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి

## పేరాబత్తుల రాజశేఖర్ ని గెలిపించండి

**బీజేపీ మండలం అధ్యక్షుడు నందివాడ సత్యనారాయణ**

**రాజమహేంద్రవరం (సిటీ) ఫిబ్రవరి 19 సూర్య న్యూస్:** ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ని గెలిపించాలని కోరుతూ బీజేపీ మండలం





అధ్యక్షుడు నందివాడ సత్యనారాయణ ఆధ్వర్యంలో స్థానిక 41 వ డివిజన్ నందు కూటమి నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీజేపీ జిల్లా పూర్వ అధ్యక్షులు బొమ్ముల దత్తు , రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షురాలు రేలంగి శ్రీదేవి , బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ యెనుముల రంగబాబు , తెలుగుదేశం పార్టీ మాజీ కార్పొరేటర్ మర్రి దుర్గా శ్రీనివాస్ , బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కాలెపు సత్యసాయి రామ్ పాల్గొని ఎన్డీయే కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ అనేక కార్యక్రమల కోసం వివరిస్తూ రేపు జరగబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరాబాత్తుల రాజశేఖర్లి కిమొదటి ప్రాథన్యత ఓటు 1 పై వేసి అత్యంత మెజారిటీ గెలిపించాలని డివిజన్ లో ఉన్నటువంటి పట్టభద్రుల ను కోరుతూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా బొమ్ముల దత్తు మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు ఒక్క అవకాశం కల్పిస్తే పట్టభద్రుల ప్రయోజనాలను కాపాడుతూ ,నిరుద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తారని ,మెగా డీఎస్సీ , ఫీజు రియంబర్స్ బకాయిలువివిధ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటారని కావున పేరాబత్తుల రాజశేఖర్ గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో కృష్ణమాచారి , కాకరాల పవన్ కుమార్ , నిదిగట్ల బాబ్జి , నిల్లా ప్రసాద్ , లక్ష్మణరావు , పి. వెంకటేశ్వరరావు , సంతోష్ , డి. మణి మాల , తమ్మారి మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

### బలేరామలింగేశ్వరస్వామి మహాశివరాత్రి ఉత్సవాలను

# అన్నిశాఖల అధికారులతో పకడ్బందీగా నిర్వహించాలి

**భక్తుల దర్శనానికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు పటిష్టంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**

**ఏలూరు/ ముసునూరు ఫిబ్రవరి18 సూర్య న్యూస్** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బలేరామ లింగేశ్వరస్వామి మహాశివరాత్రి ఉత్సవాలను అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. మంగళవారం ముసునూరు మండలం బలివే గ్రామంలో వేంచేసి వున్న బలేరామలింగేశ్వర స్వామి మహాశివరాత్రి ఉత్సవాలు ఈనెల 25వ తేదీ నుండి 27వ తేదీ వరకు నిర్వహిస్తున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో వివిధ శాఖల అధికారులతో ఉత్సవ ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ మహాశివరాత్రి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా దైవదర్శనం కల్పించడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రూ. 100/–లు, రూ. 25/–లు మరియు ఉచిత దర్శనానికి ప్రత్యేకమైన క్యూలైన్ల ద్వారా దర్శన మార్గాలను ఏర్పాటు చేయాలని అన్నారు. స్నానఘట్టాల వద్ద జల్లుస్నానాలు ఏర్పాటు, పిండప్రధానాలు ప్రత్యేకమైన ప్రదేశంలో ఏర్పాటు, మహిళలకు ప్రత్యేకమైన బట్టలు మార్చుకునే గదులు ఏర్పాటు, ఘాట్ల వద్ద, దేవస్థానంలోను, పరిసర ప్రాంతాల్లోను ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేయాలని, ఘాట్ల వద్ద స్నానాలు ఆచరించే భక్తులకు భద్రత ఏర్పాట్లో భాగంగా గజఈతగాళ్ల పర్యవేక్షణ ఉండాలని, స్నానఘట్టాల వద్ద దేవస్థానంవద్ద, ఆర్ టిసి బస్సులు నిలుపు స్థలం వద్ద, హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని దేవాలయంలోకి ప్రవేశించే మార్గం, వెలుపలికి వచ్చే మార్గం



గుండా తప్పనిసరిగా బారికేడ్లు ఏర్పాటు చేయాలని భక్కులకు తెలిసేవిధంగా బోర్డులను డిస్ప్లే చేయాలని అన్నారు. దాతలు, ప్రభుత్వం శాఖల ద్వారా త్రాగునీరు, మజ్జిగ, పాలు ఇచ్చే ప్రదేశాలు ముందుగానే నిర్ణయించుకొని తోపులాటలు లేకుండా పంపిణీ చేయాలని తెలిపారు. భక్తులకు అత్యవసరంగా వైద్యసేవలు అందించడానికి రెండు మెడికల్ క్యాంపులు, రెండు అంబులెన్సులు, అత్యవసర సిబ్బంది, మందులు, డాక్టర్లు ఉండాలని అన్నారు. ఎలక్ట్రికల్, ఎండోమెంట్ డిపార్ట్ మెంట్ల సమన్వయంతో జనరేటర్, విద్యుత్ అలంకరణలు నిరంతరం విద్యుత్ ఉండేలా చూచుకోవాలని సూచించారు. పారిశుధ్యం విషయంలో ప్రత్యేక మైన సిబ్బందిని ఇతర మండలాల నుంచి తీసుకువచ్చి ఎప్పటికప్పుడు స్నానఘాట్టాలు, దేవస్థానం, ఉచిత ప్రసాదం అందించే ప్రదేశాల్లో ఎప్పటికప్పుడు పారిశుధ్యాన్ని మెరుగుపర్చుకుంటూ ఉండాలని తెలిపారు. రెవిన్యూ, పోలీస్ శాఖ, ఎండోమెంట్ వారితో కలిసి పకడ్బందీ బంధోబస్తు ఏర్పాటు చేసుకోవాలని ఎక్కడాకూడా ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పిండప్రధానాలు చేసే పురోహితులకు గుర్తింపు కార్డులు జారీచేయాలని బస్సుల పార్కింగ్ స్థలం వద్ద ట్రాఫిక్ జామ్ కాకుండా కండిషన్ లో ఉన్న బస్సులను నడపాలని ఆర్ టిసి అధికారులకు కలెక్టర్ సూచించడం జరిగింది. దేవస్థానం చుట్టుప్రక్కల అంతా పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ను ఏర్పాటు చేసి కంట్రోల్ రూం ద్వారా ఎప్పటికప్పుడు భక్తులకు దిశా నిర్దేశాలు తెలియజేయాలని చెప్పారు. అగ్నిమాపక శాఖ అధికారులు సంబంధిత అగ్నిమాపక వాహనం, ఫైర్ నిరోధక పరికరాలతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని వారికి దైవదర్శనం మంచిగా జరిగేలాగా అధికారులందరూ పనిచేయాలని తెలిపారు.సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి భక్తులు స్నానం చేసే స్నానఘట్టాల ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించి జాగ్రత్తలపై తగుసూచనలు ఇవ్వడం జరిగింది. సమావేశంలో నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ్ రాజ్, ఏలూరు జిల్లా ఎండోమెంట్ అసిస్టెంట్ కమీషనరు సిహెచ్ రంగారావు, దేవస్థానం ఈవో పామర్తి సీతారామయ్య, తహశీల్దారు కె. రాజ్ కుమార్, యంపిడివో జి. రాణి, ఎస్సై ఎం.చిరంజీవి, సిఐ రామకృష్ణ, డిఎల్ పివో సుందరి, పిహెచ్ సి వైద్యాధికారిణి డా.షకీలా ఇవాంజలిన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### జ్ఞాన జ్యోతి 120 రోజుల సర్టిఫికెట్ కోర్స్ లో భాగంగా

## రెండో రోజు శిక్షణ కార్యక్రమం

**దేవరపల్లి ఫిబ్రవరి 19 సూర్య న్యూస్** జ్ఞానజ్యోతి 120 రోజుల సర్టిఫికెట్ కోర్స్ శిక్షణలోభాగంగా అంగన్వాడీ కార్యకర్తలకు రెండవ రోజు శిక్షణా కార్యక్రమం దేవరపల్లి




హైస్కూల్ నందు ఎంఈఓ తిరుమల దాస్ ఆధ్వర్యంలో హై స్కూల్ హెచ్ఎం శ్రీలక్ష్మి అధ్యక్షతన జరిగింది, ఈనాటి శిక్షణలో భాగంగా విద్యార్థి సమగ్ర అభివృద్ధి కితోడ్పడే అంశాలు అయిన శారీరక అభివృద్ధి, మేధోభివృద్ధి, భాషాభివృద్ధి, సామాజిక అభివృద్ధి, సృజనాత్మకత అంశాలను డి ఆర్ పి లు అయిన ఎంఎస్ మహాలక్ష్మి, నీరజ, శ్రీదేవి విజయశాంతి, శశికళ, విజయలక్ష్మి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు చాలా ఉత్సాహంగా సమగ్ర అభివృద్ధికి సంబంధించిన అంశాల మీద రోల్ ప్లే చేయడం జరిగింది. మరియు విద్యార్థులను అంగన్వాడీ కేంద్రాలకు ఏ విధంగా ఆకర్షితులను చేయాలి అనే అంశం మీద కూడా రోల్ ప్లే చేయడం జరిగింది.

### టి లింగం దిన్నె గ్రామంలో పూజలందుకున్న

## ఉత్సవ మూర్తులు

**రుద్రవరం ఫిబ్రవరి 19 సూర్య న్యూస్** మండలంలోని టి లింగం దిన్నె గ్రామంలో ఉత్సవ మూర్తులకు గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో పూజ నిర్వహించారు. అహోబిల




లక్ష్మీనరసింహస్వామి పార్వేట ఉత్సవాలలో భాగంగా ఉత్సవ పల్లకి తిప్పారెడ్డిపల్లి గ్రామం నుంచి గ్రామ సమీపంలోకి రాగానే గ్రామ పెద్దలు ఎదురుగా వెళ్లి మంగళ వాయిద్యాలతో గ్రామంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఎంపిక చేసిన తెలుపులపై ఉత్సవమూర్తుల పల్లకిని కొలువు తీర్చి ధూప దీప నైవేద్యాలతో పూజలు నిర్వహించారు. ఫార్వేట ఉత్సవాలలో భాగంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

## అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ

**పిల్లల ఎదుగుదల, బాల్య ఆరంభ దశ ప్రాముఖ్యత...ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రసూన**

**చిప్పగిరి ఫిబ్రవరి 19 సూర్య న్యూస్** అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞానజ్యోతి కార్యక్రమం పై రెండవ రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చిప్పగిరి ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రసూన



అన్నారు. బుధవారం స్థానిక జిల్లా ఉన్నత పాఠశాలలో మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ ప్రసూన మాట్లాడుతూ అంగన్వాడీ పిల్లల ఎదుగుదల, బాల్య%శీ% ఆరంభ దశ ప్రాముఖ్యతను మరియు జాతీయ విద్యావిధానం గురించి తెలియజేస్తుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా వయసుకీ తగిన ఎర్లీ చెల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ (ఇసిసిఇ), ప్రీ స్కూల్ కృత్యాలు, అలాగే మహిళా, శిశు సంక్షేమ శాఖ అందించిన ప్రీ స్కూల్ కిట్లను ఉపయోగించడం, అంగన్వాడీ విద్యా ప్రణాళికను అమలు చేయడంలో సామర్థ్యాన్ని బలోపేతం చేస్తాయని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని అంగన్వాడీ కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగన్వాడీ టీచర్లు డ్రాయింగ్ చార్ట్ వేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ స్కూల్ టీచర్లు, మండలంలోని అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ లక్ష్మీకాంత మృతి

**ఆత్రేయపురం ఫిబ్రవరి 19 సూర్య న్యూస్ :** కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం లొల్ల గ్రామానికి చెందిన చిట్టూరి లక్ష్మీకాంత చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై ఎస్ రాము




తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం, చిట్టూరి లక్ష్మీకాంత వయసు 48 సంవత్సరాలు, భర్త చనిపోయాడు ఆమెకు ముగ్గురు సంతానం, ఇంటివద్ద కిరాణా షాప్ నడుపుతూ, జీవనం సాగించేది, కొడుకులకు పెళ్లిళ్లు కాగా, 14వ తారీకు శుక్రవారం రాత్రి 8 గంటల సమయంలో లక్ష్మీకాంత పెట్రోల్ ఒక బాటిల్లో పోస్తూ ఉండగా ప్రమాదం సొత్తు మంటలు చెలరేగి చీరకు అంటుకుంది. ఆ మంటలలో ఆమె చిక్కిపోగా తల్లిని చూసి కుమారులు ఇద్దరు ఆర్పడానికి ప్రయత్నించి వారిలో పెద్ద కొడుకు సాయికృష్ణ గాయాలు పాలయ్యారు. వెంటనే కుటుంబ సభ్యులు రాజమండ్రి ప్రభుత్వ ఆస్పత్రిలో జాయిన్ చేయగా, పూర్తిగా కాలిన తల్లి లక్ష్మీకాంత బుధవారం చికిత్స పొందుతూ చనిపోయినట్లు ఎస్సై తెలిపారు. అనంతరం వారు ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.


### లైంగిక వేధింపులకు పాల్పడిన ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌పై

# వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేయాలి..?

**ఆదిత్య డిగ్రీ కళాశాలలో మహిళలకు రక్షణ కరువైంది...!...ఎం సాయికుమార్ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు...!**

**కృష్ణా /బ్యూరో మచిలీపట్నం ఫిబ్రవరి 19సూర్య న్యూస్ :** ఆదిత్య డిగ్రీ కళాశాలలో చదువుతున్నటువంటి విద్యార్థినీలకు రక్షణ లేదు. విద్యార్థులకు విద్యుత్ తో పాటు క్రమశిక్షణ నేర్పాల్సిన గురువులే ఈరోజు క్రమం తప్పిన పరిస్థితి ఆదిత్య కళాశాలలో నెలకొంది. అఖిల భారత విద్యార్థి సమాఖ్య కృష్ణా జిల్లా సమితి ఆధ్వర్యంలో ఈ ఈరోజు స్థానిక మచిలీపట్నంలో ఉన్న కళాశాల ముందు ఆందోళన కార్యక్రమం చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏం సాయికుమార్ మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థినీయులను ఆ యొక్క కళాశాల ప్రిన్సిపల్ అసభ్యకరంగా వాట్సాప్ లో మెసేజ్ చేయడమే కాకుండా అతను వ్యక్తిగతంగా ఒక ఇల్లును తీసుకొని నివసిస్తున్న ఇంటికి మీరు రావాలని చెప్పి ఇబ్బంది పెడుతూ వారిని రప్పించుకొని వారితో అసభ్యకరంగా వ్యవహరించడం జరిగింది. ఆ విషయం తెలుసుకున్న తోటి విద్యార్థులు ఏఐఎస్ఎఫ్ నాయకత్వానికి తెలియజేసిన వెంటనే ఏఐఎస్ఎఫ్ నాయకత్వం ఈరోజు వస్తున్నారని తెలుసుకున్న కళాశాల చైర్మన్ మరియు సెక్రెటరీ గారు కళాశాలకు రావడం జరిగింది . ఏఐఎస్ఎఫ్ నాయకత్వం ముందుగా చైర్మన్ మరియు సెక్రెటరీనీ కలిసి ప్రిన్సిపల్ పైన స్థానిక




మచిలీపట్నంలో ఉన్నటువంటి పోలీస్ స్టేషన్లో క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఆ విద్యార్థులకు రక్షణ కల్పించాలని అదేవిధంగా నిన్నటి రోజున కళాశాల యాజమాన్యానికి ఫోన్ చేసి విద్యార్థినీలు సమస్యలు ఎదుర్కొంటున్నారు అని తెలియపరచంగా వారు మాకు రెండు రోజులు సమయం ఇవ్వండి అని చెప్పారు. ఇది సరైన పద్ధతి కాదు సార్ ఆడపిల్లలు ఇబ్బంది పడుతున్న కళాశాల యాజమాన్యం తెలిసి తెలియనట్టుగా నిర్లక్ష్యంగా వ్యవహరించడం విద్యార్థులు మరియు వారి యొక్క తల్లిదండ్రులు స్వయంగా వచ్చి కళాశాల యాజమాన్యాన్ని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తే యాజమాన్యం తిరిగి వారికి సమాధానం చెప్పడం ఏమనగా కాకినాడలో కేసు నమోదు చేశామని చెప్పారు. సమస్య జరిగింది మచిలీపట్నంలో అయితే ఎక్కడో కాకినాడలో కేసు నమోదు చేశాము ప్రిన్సిపల్ పైన అని మాటలు చెప్పి దారి మళ్లించే ప్రయత్నం యాజమాన్యం ప్రయత్నిస్తుంది ఇది సరైన పద్ధతి కాదు వెంటనే అతనిపైన క్రిమినల్ కోసం నమోదు చేయాలి అదేవిధంగా విద్యార్థులకు రక్షణ కలిగే వరకు ఆదిత్య కళాశాలలో ఏఐఎస్ఎఫ్ పోరాటం కొనసాగిస్తూనే ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కృష్ణాజిల్లా కార్యదర్శి సాదిక్ బాబు మరియు తదితరులు పాల్గొన్నారు.